

విద్యాలక్ష్మిగా కనకమహాలక్ష్మి

బురుజుపేటలోని కనకమహాలక్ష్మి అమ్మవారు సోమవారం విద్యాలక్ష్మి (వాగ్దేవి) అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం అమ్మవారు గజలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా లక్ష గాజులతో అమ్మవారిని అలంకరిస్తారు.

-మహారాణిపేట/ఆంధ్రజ్యోతి

వీఎంఆర్‌డీఏ చైర్మన్ పదవీకాలం పొడిగింపు

- మరో ఏడాది అవకాశం

విశాఖపట్నం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి):



విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎం ఆర్‌డీఏ) చైర్మన్ ప్రణవ్ గోపాల్ పదవీ కాలం మరో ఏడాది పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న ప్రణవ్ గోపాల్‌ను వీఎంఆర్‌డీఏ చైర్మన్‌గా ఏడాది కాలానికి నియమించిన సంగతి తెలిసిందే. ఆ గడువు నవంబరు 20వ తేదీతో ముగిసిపోనున్న తరుణంలో మరో ఏడాది పొడిగిస్తూ సోమవారం ఉత్తర్వులు వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, తన సేవలు గుర్తించి పొడిగింపు ఇచ్చినందుకు సీఎం చంద్రబాబునాయుడుకు, ఐటీ శాఖ మంత్రి లోకేశ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. భోగాపురం విమానాశ్రయానికి కనెక్ట్ అయ్యే మాస్టర్ ప్లాన్ రహదారులన్నింటినీ స్థానిక ఎమ్మెల్యేల సహకారంతో వచ్చే జూన్ నాటికి పూర్తిచేస్తామన్నారు.

సిమెంటు!

'అంబుజా' నివేదికలో అన్నీ అవాస్తవాలే!

- సిమెంట్ పరిశ్రమలు నివాసాలకు 500 మీటర్ల అవల ఉండాలి
- కానీ పెదగంట్యాడ వద్ద 130 మీటర్ల పరిధిలోనే ఇళ్లు
- 290 మీటర్లలోపు గాజువాక ఆవాసాలు
- 4 వేల కిలోలీటర్ల నీరు అవసరం
- డీశాలినేషన్ ప్లాంటు లేకున్నా... ఉందని అబద్ధాలు
- నోరు మెదపని కాలుష్య నియంత్రణ మండలి అధికారులు
- వచ్చే నెల 8న ప్రజాభిప్రాయ సేకరణ

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

పెదగంట్యాడలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుచేయాలని భావిస్తున్న అదానీ సంస్థ (అనుబంధ కంపెనీ అయిన అంబుజా సిమెంట్స్ లిమిటెడ్ పేరుతో పెడుతున్నారు) పర్యావరణ ప్రభావ అంచనా నివేదికలో అన్నీ అవాస్తవాలే పొందుపరిచింది. అడ్డగోలుగా అనుమతులు పొందేందుకు తప్పుడు సమాచారం ఇచ్చింది. దీనిని ప్రశ్నించాల్సిన ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) మౌనంగా ఉంది. దీనిపై ఈ అక్టోబరు 8న ప్రజాభిప్రాయ సేకరణ జరగనున్నది.



సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుచేసే భూములు



ఫ్యాక్టరీకి సమీపంలోని హౌసింగ్ బోర్డు కాలనీ

పెదగంట్యాడలోని సర్వే నంబర్లు 97 పి, 98, 99 పి, 101 పిలలో సుమారుగా 20 ఎకరాల్లో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుచేయాలని అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం ప్రతిపాదన చేసింది. దీని పేరు...గంగవరం సిమెంట్ గ్రైండింగ్ యూనిట్. ఏడాదికి 40 లక్షల టన్నుల సిమెంట్ ఉత్పత్తి చేయాలనేది లక్ష్యం. దీనికి వేయి కోట్ల రూపాయలు పెట్టుబడి పెడతామని పేర్కొంది. ఇది స్లాగ్ సిమెంట్. ప్రధాన ముడిసరకు అయిన ఫ్లైయాష్‌ను సమీపంలోని ఎన్‌టీపీసీ, హిందూజ పవర్ ప్లాంట్ల నుంచి రోజూ లారీలతో తీసుకువస్తారు.

తప్పుల తడకలతో నివేదిక

సిమెంట్ పరిశ్రమ కాలుష్యంతో కూడుకున్నది కావడంతో పరిసర ప్రాంతాలపై దాని ప్రభావం ఏమిటో ఒక నివేదిక

... మిగతా 8వ పేజీలో

అప్పన్న సన్నిధిలో ఆయుధపూజ



ఆయుధపూజలో ఆయుధాలు

సింహాచలం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి):

శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సింహాచలం దేవస్థానంలో సోమవారం ఆయుధపూజ నిర్వహించారు. మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని సింహవల్లీ తాయార్ ఆలయం వద్ద వీరలక్ష్మీ (ఆయుధపూజ) ఆరాధన జరిపారు. అప్పన్నకు ఉత్సవాల సందర్భంగా అలంకరించే కత్తి, ఖడ్గం, కైజారు, గద, శరం, విల్లంబు, సుదర్శ చక్రం, తదితర ఆయుధాలకు షోడశోపచారాలు సమర్పించి, ప్రత్యేక పూజల తరువాత పలురకాల ఫలాలను నివేదన చేశారు. ఆలయ స్థానాచార్యులు టీపీ రాజగోపాల్ పర్యవేక్షణలో పురోహితులు కరి సీతారామాచార్యులు ఈ కార్యక్రమం జరిపారు. మూడు రోజుల పాటు ఉభయ సంధ్యలలో ఆయుధ పూజ కొనసాగుతుంది. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షణాధికారి బి.సత్యశ్రీనివాస్, ప్రజా సంబంధాల అధికారి అప్పలనాయుడు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

పెట్టుబడుల సదస్సుకు నగర సుందరీకరణ

- రూ.28 కోట్లతో పనులు..
- స్టాండింగ్ కమిటీ ఆమోదం
- అజెండాను ముందురోజు అందజేయడంపై సభ్యుల ఆగ్రహం
- బాగున్న రోడ్లపై మళ్లీ బీటీ లేయర్ వేయాలన్న ప్రతిపాదనలపైనా అసంతృప్తి



స్టాండింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ పీలా శ్రీనివాసరావు

విశాఖపట్నం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి):

జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశం సోమవారం వాడీవేడిగా జరిగింది. మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన పాత కౌన్సిల్‌హాల్‌లో జరిగిన సమావేశంలో కమిటీ సభ్యులు అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం మూడు రోజులు ముందు అజెండా కాపీ అందజేయాల్సి ఉన్నా...సమావేశం జరగడానికి ముందురోజు పంపడంలో ఆంతర్యమేమిటని అధికారులను ప్రశ్నించారు. దీనికి మేయర్ సమాధానం ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సుకు నగరం ఆతిథ్యం ఇస్తుండడంతో జిల్లా కలెక్టర్ సూచనమేరకు అత్యవసరంగా స్టాండింగ్ కమిటీ సమావేశం ఏర్పాటుచేయాల్సి వచ్చిందని వివరించారు. పెట్టుబడుల సదస్సు సందర్భంగా నగర సుందరీకరణ పనులకు ఆమోదం కోసమే ఈ సమావేశం ఏర్పాటుచేశామని సభ్యులకు

... మిగతా 8వ పేజీలో

భారీ వర్షం



విశాఖపట్నం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి):

నగరంలో సోమవారం రాత్రి ఉరుములు, పిడుగులతో దద్దరిల్లింది. రాత్రి పది గంటల సమయంలో ఉరుములు, పిడుగులతో భారీవర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరింది. వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రానున్న 24 గంటల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

'స్త్రీశక్తి' అమలులో విశాఖ నంబర్‌వన్

ద్వారకా బస్‌స్టేషన్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి):

'స్త్రీశక్తి' పథకం అమలులో ఆర్టీసీ విశాఖ రీజియన్ రాష్ట్రస్థాయిలో నంబర్‌వన్‌గా నిలిచింది. ఆగస్టు 15న పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ రీజియన్‌లోని మొత్తం ప్రయాణికుల్లో 72.49 శాతం మంది మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు. పథకం అమలులో పశ్చిమగోదావరి జిల్లా ద్వితీయ స్థానం (71.18 శాతం)లోను, ఎన్టీఆర్ జిల్లా ఆర్టీసీ తృతీయ స్థానం (70.52 శాతం)లో ఉన్నాయి.

గడువులోగా ప్రారంభిస్తే పరిశ్రమలకు ప్రోత్సాహకాలు

'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' సదస్సులో కలెక్టర్ హరేంధిర ప్రసాద్

- ఎనిమిది జిల్లాల పారిశ్రామికవేత్తలు, అధికారులతో రీజనల్ అవుట్‌రీచ్ వర్క్‌షాపు నిర్వహణ

విశాఖపట్నం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి):



సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్.

ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొని నిర్ణీత గడువులోగా అంటే ఏడాది నుంచి ఏడాదిన్నరలోపు పరిశ్రమలు కార్యకలాపాలు/ఉత్పత్తి ప్రారంభిస్తే...వారికి అదనపు ప్రోత్సాహకాలు ఇస్తామని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు. సిరిపురంలోని వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ ఎరీనాలో ఎనిమిది (విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ, కోనసీమ, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం) జిల్లాల పారిశ్రామికవేత్తలు, అధికారులతో సోమవారం 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' రీజనల్ అవుట్‌రీచ్ వర్క్ షాపు నిర్వహించారు. దీనికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ, గత ఏడాదిన్నర కాలంలో పారిశ్రామిక రంగంలో అనేక మార్పులు వచ్చాయని, సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు ఇవ్వడమే కాకుండా నిర్ణీత గడువు దాటిన తరువాత ఆయా ప్రాజెక్టులకు 'డీమ్డ్ టు బి అప్రూవల్' మంజూరవుతోందన్నారు. గత ఏడాది కాలంలో విశాఖ జిల్లాలో లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టులకు ఒప్పందాలు జరిగాయని, వాటి ద్వారా ఎనిమిది లక్షలమందికి ఉద్యోగ అవకాశాలు

... మిగతా 8వ పేజీలో

రేషన్ డిపోలకు అరకొరగా బియ్యం

- ఒక్కో డిపోనకు ఐదు నుంచి ఎనిమిది టన్నులు మాత్రమే రాక
- ఆన్‌లైన్ విధానంలో సమస్యతో సరఫరాకు అడ్డంకులు

విశాఖపట్నం/గాజువాక/మర్రిపాలెం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి):

సాంకేతిక సమస్య కారణంగా రేషన్ డిపోలకు ఇప్పటివరకూ అక్టోబరు కోటాలో సగం కంటే తక్కువ బియ్యం అందాయి. సగటున ప్రతి డిపోకు ఐదు నుంచి ఎనిమిది టన్నులు మాత్రమే వచ్చాయి. సుమారు 30 డిపోలకు ఇంతవరకూ అసలు సరకు పంపిణీ చేయలేదు. జిల్లాలో 642 రేషన్ డిపోల పరిధిలో 5.24 లక్షల కార్డుదారుల కోసం ప్రతి నెలా దాదాపు ఎనిమిది వేల టన్నుల బియ్యం కేటాయిస్తారు. ఒకటో తేదీ నుంచి 15 వరకూ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తారు. అందుకుగాను ముందు నెల 20వ

... మిగతా 6వ పేజీలో

2న మాంసం దుకాణాలకు సెలవు

విశాఖపట్నం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి):

వచ్చే నెల రెండో తేదీన గాంధీ జయంతి సందర్భంగా నగరంలో మాంసం, చేపలు విక్రయించరాదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేరోజున విజయదశమి కావడంతో కొంతమంది మాంసాహారానికి మొగ్గుచూపుతారు. అయితే ఎవరైనా దుకాణాలను తెరిచినట్టయితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



రేషన్ డిపోలకు అరకొరగా బియ్యం

... 5వ పేజీ తరువాయి

తేదీన మద్రిపాలెం, వడ్లపూడి, భీమిలి, ఆనందపురం, పద్మనాభంలలో గల స్టేజ్-2 గోదాముల నుంచి డిపోలకు సరఫరా మొదలెడతారు.నెలాఖరుకు దాదాపు పూర్తిచేస్తారు. జిల్లాలో ఎఫ్‌సీఐ గోదాములతో పాటు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి మిల్లర్లు ఈ గోదాములకు బియ్యం పంపుతారు. అయితే రెండు నెలల క్రితం బియ్యం సరఫరా ప్రక్రియకు సంబంధించి ఆన్‌లైన్ విధానంలో మార్పులు చేశారు. శ్రీకాకుళం,విజయనగరం జిల్లాలు, విశాఖలో ఎఫ్‌సీఐ గోదాముల నుంచి బియ్యం సరఫరా కావాలంటే తొలుత ఆ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తేనే బిల్లు జనరేట్ అవుతుంది. అయితే కొత్తగా అమలుచేసిన ఆన్‌లైన్ విధానం మొరాయించడంతో గత నెల బియ్యం సరఫరాలో ప్రతిష్టంభన నెలకొంది. గోదాముల నుంచి డిపోలకు సకాలంలో బియ్యం సరఫరా కానందున సెప్టెంబరు నెలలో కార్డుదారులకు సరకులు అందించడంలో జాప్యం జరిగింది. దీంతోడీలర్లు, కార్డుదారుల మధ్య కొన్నిచోట్ల వివాదాలు వచ్చాయి. ఆన్‌లైన్ ఇబ్బందులను పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు నివేదించారు. అయినా ఈ నెల కూడా సమస్య పరిష్కారం కాలేదు. నగరంలో 225 డిపోలకు మద్రిపాలెం గోదాము నుంచి ప్రతినెలా 2,700 టన్నుల బియ్యం సరఫరా కావాల్సి ఉండగా, గత నెలలో ఉన్న స్టాకుతోపాటు ఇంతవరకు 1,300 టన్నులు మాత్రమే పంపిణీ జరిగింది. మరో 24 గంటలు మాత్రమే సమయం ఉంది. ఆన్‌లైన్ సమస్య పరిష్కరిస్తే తప్ప డిపోలకు బియ్యం సరఫరాలో ఇబ్బందులు తొలగవని డీలర్లు వాపోతున్నారు. ఇదిలావుండగా నగరంలో సుమారు 30 రేషన్ డిపోలను పలు కారణాల వల్ల సమీపంలో డిపోలకు అటాచ్ చేశారు. ఈ షాపులకు ఇంతవరకూ సరకులు సరఫరా జరగలేదు. ఆన్‌లైన్ పోర్టల్‌లో ఆయా షాపుల నంబర్లు కనిపించకపోవడంతో గోదాముల నుంచి సరకు కేటాయింపు జరగలేదని డీలర్లు చెబుతున్నారు.

గూగుల్ డేటా సెంటర్ భూములకు పరిహారం పెంపు

విశాఖపట్నం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఆనందపురం మండలం తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు సేకరిస్తున్న భూముల పరిహారాన్ని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఆయన ఎంవీపీ కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో ఆర్డీవోతో కలిసి సంబంధిత రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూసేకరణ సమయంలో ఉన్న మార్కెట్ విలువను పెంచడం ఇప్పటివరకు ఎక్కడా జరగలేదని, రైతుల విజ్ఞప్తిని సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో ఎకరాకి రూ.2.55 లక్షలు పెంచారని వెల్లడించారు. తర్లువాడలో ప్రస్తుతం ఎకరా ప్రభుత్వ మార్కెట్ ధర రూ. 17 లక్షలు ఉందని, దీనికి రెండున్నర రెట్లు మొత్తాన్ని పరిహారంగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.తాజాగా పెంచిన ధర వల్ల డిపట్టా రైతులకు ఎకరాకి రూ. 6.37 లక్షలు వస్తుందన్నారు. భూములిచ్చిన రైతులకు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఇస్తామని,ఉపాధి కోసం షాపింగ్ కాంప్లెక్సు నిర్మించి అందులో షాపులు కేటాయిస్తామన్నారు. అలాగే ఇళ్ల నిర్మాణం కోసం 3 సెంట్లు చొప్పున స్థలం ఇస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తహశీల్దార్ శ్రీనుబాబు, తర్లువాడ సర్పంచ్ నాయుడు, మజ్జి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.





అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

భీమునిపట్నం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : భీమిలి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీవో ఎం. శ్రీదేవి తెలిపారు. సోమవారం ఆమె ప్రకటన విడుదల చేశారు. బి. తాళ్లవలస-1, వెల్లంకి, లింగన్నపేట, బాందేవపురం, మద్ది-1 కేంద్రాల్లో పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. వివరాలకు కృష్ణాకాలనీలో ఉన్న కార్యాలయంలో సంప్రతించాలని ఆమె సూచించారు.

వైభవంగా అప్పన్న నిత్య కల్యాణం



సింహాచలం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామికి ఆర్జిత నిత్య కల్యాణం సోమవారం వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో శోభాయమానంగా అలంకరించి వేదికపై అధిష్టింపజేశారు. భక్తులు గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం శాస్త్రోక్తముగా కల్యాణ క్రతువు జరిపారు. స్వామివారికి మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.















పీజీఆర్ఎస్‌కు 14 వినతులు

భీమునిపట్నం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు 14 అర్జీలు అందాయి. జోనల్ కమిషనర్ అయ్యప్పనాయుడు వినతులు స్వీకరించారు.

7 నుంచి గీతంలో మూట్ కోర్టు పోటీలు

సాగర్‌నగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో వచ్చే నెల 7 నుంచి 10వ తేదీ వరకు జాతీయ స్థాయి మూట్ కోర్టు పోటీలు వర్చువల్‌గా నిర్వహించనున్నట్టు ఆ విభాగం డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ లక్ష్మణరావు తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

మాస్టర్ ప్లాన్ రహదారిని పొడిగించాలని వినతి

కొమ్మాది, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : మధురవాడ జంక్షన్ నుంచి నగరంపాలెం వరకు నిర్మిస్తున్న మాస్టర్ ప్లాన్ రహదారిని మల్లయ్యపాలెం వరకు విస్తరించాలని 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత కోరారు. సోమవారం ఆమె స్థానిక నాయకులతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో అదనపు కమిషనర్ రమణమూర్తికి వినతిపత్రం అందించారు.

దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ

పద్మనాభం : ప్రతిఒక్కరూ దివ్యాంగులకు అండగా నిలవాలని టీడీపీ యువ నాయకుడు గంటా రవితేజ చెప్పారు. సోమవారం ఆయన పద్మనాభంలో దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు.

రామాలయాల పునర్నిర్మాణానికి శంకుస్థాపన

పద్మనాభం రూరల్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రెడ్డిపల్లి, తునివలస గ్రామాల్లో దేవదాయ శాఖ ఆధ్వర్యంలో రామాలయాల పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం శంకుస్థాపన చేశారు. రెడ్డిపల్లిలో దేవదాయ శాఖ సర్వశ్రేయో నిధులు, ఆలయ నిర్మాణ కమిటీ వాటా ధనం రూ.1.20 కోట్లతోనూ, తునివలసలో దేవదాయ శాఖ సర్వ శ్రేయో నిధులు, ఆలయ నిర్మాణ కమిటీ వాటా ధనం రూ. 40 లక్షలతోను ఆలయాలను పునర్నిర్మించనున్నారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ ఆలయాలను త్వరితగతిన పునర్నిర్మించి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కమిటీల సభ్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కె.దామోదరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు కోరాడ రమణ, టీడీపీ సీనియర్ నాయకుడు కాళ్ల నగేశ్ కుమార్, రెడ్డిపల్లి ఉప సర్పంచ్ ఆదిబాబు, నాయకులు రామరాజు, తునివలస మాజీ సర్పంచులు మూర్తి, గులమజ్జి మహేశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ వాళ్ల నందిని, పావని, లక్ష్మీనాయుడు, తదితరులు పాల్గొన్నారు.



రెడ్డిపల్లిలో శిలాఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

పంచాయతీలకు బ్లీచింగ్, సున్నం వితరణ

భీమునిపట్నం రూరల్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు పంచాయతీ లకు చిప్పాడ దివీస్ కంపెనీ రూ. 4 లక్షలు విలువైన బ్లీచింగ్ ఫౌడర్, సున్నం బస్తాలను వితర ణగా అందించారు. సోమవారం చిప్పాడలోని కంపెనీ వద్ద ఎంపీడీఓ నరసింహారావు సమక్షంలో పంచాయతీల కార్యదర్శులకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా దివీస్ జనరల్ మేనేజర్ ఎంఎస్ఎన్ రావు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పంచాయతీల్లో పారిశుధ్యం మెరుగుకు పలు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామీణుల ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బ్లీచింగ్ ఫౌడర్, సున్నం బస్తాలను సీఎస్ఆర్ నిధులతో అందించామని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, దివీస్ సీఎస్ఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు.




సరస్వతీదేవి అలంకరణలో కన్యకా పరమేశ్వరి (ఇన్‌సెట్లో) పూజలో పాల్గొన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు



తుమ్మడిపాలెంలో పూజలు చేస్తున్న చిన్నారులు

సరస్వతీదేవిగా దుర్గమ్మ

వైభవంగా కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

మహారాణిపేట, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : వన్‌టౌన్‌లోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు సరస్వతీదేవీగా భక్తులకు సోమవారం దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారి మూల విరాట్‌కు పాలు, పెరుగు, గంధం, పసుపు కుంకుమ, ఇతర సుగంధ ద్రవ్యాలు, పండ్ల రసాలతో కలిపి అభిషేకం జరిపారు. అనంతరం పలు పూలతో సరస్వతీదేవిగా అలంకరించి, భక్తులకు దర్శనాలు కల్పించారు. ఆలయ ఆవరణలో 1500 మంది విద్యార్థులతో ఉదయం నుంచి సాయంత్రం వరకు సరస్వతీ పూజ నిర్వహించారు. ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా సామగ్రిని ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆరిశెట్టి దినకర్ అందజేశారు. అమ్మవారు మంగళవారం మహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు,

సీతంపేటలో..

సీతంపేట : గ్రేటర్ విశాఖ 25వ వార్డు సీతంపేటలో ఉన్న పార్వతీ ఈశ్వరాలయంలో అమ్మవారిని సరస్వతీదేవి అలంకరణలో పూజించారు. ఆలయ అర్చకులు శివాజీ శర్మ, భాస్కర్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్స్‌లో ఉన్న షిర్డీ సాయిబాబా, వెంకటేశ్వర స్వామి, అయ్యప్పస్వామి ఆలయంలో దుర్గాదేవి



మాట్లాడుతున్న సీపీ శంఖబ్రత బాగ్చి

మహాలక్ష్మీ అలంకరణలో, బ్రహ్మోత్సవాల్లో భాగంగా వెంకటేశ్వరస్వామి నృసింహ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో ఈఓ బండారు ప్రసాద్ పర్యవేక్షణలో అమ్మవారికి, స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. 25వ వార్డు గణేశ్‌నగర్‌లో యంగ్ స్టార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదానం ఏర్పాటు చేశారు. వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ ప్రారంభించిన ఈ కార్యక్రమంలో బోర రమణ, సారిపిల్లి గంగరాజు, ఉద్దాడ కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

అబిద్‌నగర్‌లో...

అక్కయ్యపాలెం : గ్రేటర్ 44వ వార్డు అబిద్ నగర్‌లో దుర్గా వైష్ణవి మహిళా సమితి ఆధ్వర్యంలో దుర్గాదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అమ్మవారికి ఐదు రోజుల పాటు పూజలు నిర్వహించనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం మధ్యాహ్నం అన్నసమారాధన, సాయంత్రం ఊరేగింపు ఉంటాయని చెప్పారు.

కంచరపాలెంలో...

కంచరపాలెం : శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు సరస్వతీదేవిగా పూజలందుకున్నారు.గొల్లకంచరపాలెం, ఆర్పీపేట, తుమ్మడిపాలెం, ఐటీఐ జంక్షన్, దుర్గానగర్ ఆలయాల్లో పూజలు నిర్వహించారు. చిన్నారులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు.

మర్రిపాలెంలో..

మర్రిపాలెం : మర్రిపాలెంలోని రైల్వే క్యారేజ్, వేగన్ డిపార్ట్‌మెంట్, రిసీవింగ్ యార్డ్‌లో దుర్గాదేవి విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఎస్ఎస్ఈ కామేశ్వరరావు, సీనియర్ డీఎంఈ, ఎస్ఎస్ఈలు పూజలో పాల్గొన్నారు. శనివారం వరకు ఉత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

వైశాఖీ పార్కులో...

మురళీనగర్ ; మురళీనగర్ వైశాఖీ స్పోర్ట్స్ పార్కులో సోమవారం రాత్రి దసరా సంబరాల్లో భాగంగా 'దాండియా నైట్ ' కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీ శంఖబ్రత బాగ్చీ, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, ఉత్తర ఎమ్మెల్యే కుమార్తె దీపికా శ్యామల, బీజేపీ నాయకుడు సునీల్ అగర్వాల్ ముఖ్య అతిథులుగా హాజరై స్థానికులతో కలిసి దాండియా నృత్యాలు ఆడారు. 500 మందితో ఈ కార్యక్రమం వైభవంగా జరిగినట్టు వైశాఖీ స్పోర్ట్స్ పార్కు కమిటీ అధ్యక్షుడు ఎస్. వరప్రసాద్ తెలిపారు. అలాగే బృందావనం పార్కు వద్ద మహిళలు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మాధవధార లాసన్స్ దగ్గరి జ్ఞాన సరస్వతీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాది మంది చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు.



సీతంపేటలోని పార్వతీ ఈశ్వరాలయంలో సరస్వతీదేవిగా అలంకరణ



దాండియా ఆడుతున్న వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్, తదితరులు



మురళీనగర్‌లో బృందావనం పార్కు వద్ద బతుకమ్మ సంబరాలు

వ్యర్థాలకు అర్థం చెప్పిన వాల్తేరు రైల్వే

- ఆకట్టుకుంటున్న నెమలి, మేకిన్ ఇండియా నమూనాలు



మేకిన్ ఇండియా నమూనా

విశాఖపట్నం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ భారత్ మిషన్, స్వచ్ఛతా హీ సేవా ప్రచార కార్యక్రమాలలో భాగంగా వాల్తేరు రైల్వే ఎలక్ట్రికల్ లోకోషెడ్ సిబ్బంది వ్యర్థ వస్తువులతో వినూత్న కళాత్మక నమూనాలు తీర్చిదిద్దారు. భారత జాతీయ పక్షి నెమలి నమూనాను స్క్రాప్ లోకో మోటివ్‌కు చెందిన వ్యర్థ వస్తువులను ఉపయోగించి కళాత్మకంగా రూపొందించారు. నెమలి నమూనాను తీర్చిదిద్దేందుకు ఎయిర్ కంప్రెసర్ వాల్వ్‌లు, వాషర్లు, బేరింగ్ బాల్స్, యాక్సిల్ స్ప్రింగ్ షిమ్‌ను ఉపయోగించారు. అలాగే శక్తి, ధైర్యం, విశ్వాసాన్ని సూచించే మోడల్ ఐకానిక్ 'మేక్ ఇన్ ఇండియా'ను తలపించే సింహం నమూనాను అద్భుతంగా రూపొందించారు. ఇందుకు ఎంఎస్ షీట్లు, నైలాన్ పినియన్లు, హెచ్‌వీ వాల్వ్‌లు, వోసీటీ ప్యానల్ వంటి లోకోమోటివ్ వ్యర్థ వస్తువులు ఉపయోగించారు. ఈ సందర్భంగా డీఆర్ఎం లలిత్ బొహ్రా మాట్లాడుతూ ఎలక్ట్రికల్ లోకోషెడ్ సిబ్బంది సృజనాత్మకత అద్భుతమని కొనియాడారు. భారత జాతీయ పక్షి నెమలి నమూనా, మోడల్ ఐకానిక్ 'మేక్ ఇన్ ఇండియా'ను తలపించే సింహం నమూనా రూపొందించడం వారి ప్రతిభకు నిదర్శనమని పేర్కొన్నారు. వ్యర్థ వస్తువులతో అద్భుతమైన కళాఖండాలను రూపొందించడం ద్వారా రైల్వే ప్రాంగణాలను అందంగా తీర్చిదిద్దడమే కాకుండా వనరుల పరిరక్షణపై బలమైన సందేశాన్ని చాటుతున్నాయన్నారు.



నెమల జంట నమూనా

'మనసు'కు పుదుచ్చేరి సీఎం ప్రశంసలు

డాబాగార్డెన్స్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): 'మనసు' లఘు చిత్రానికి అరుదైన గౌరవం లభించింది. నగరానికి చెందిన ఈ సినిమా హీరో సుదీప్‌సాయిలోని ప్రపంచ శాంతి ఆసక్తిని గుర్తించిన డా.సుందర్ మురుగన్ (సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ మాజీ సభ్యుడు) పుదుచ్చేరి సీఎం కార్యాలయానికి ఈ చిత్ర ముఖ్య అంశాలను తెలియజేశారు.దీంతో రచయిత పైడి శంకరరావు దర్శకత్వంలో హీరో సుదీప్ సాయి నటించిన ఈ చిత్రాన్ని సీఎం రంగస్వామి వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ చిత్రం భారతీయుల మధ్య ఐక్యత, ప్రేమ, శాంతి, మానవతా విలువలను ప్రతిబింబిస్తూ భవిష్యత్ తరాలకు మెరుగైన మార్గం చూపే సందేశం అవుతుందని కొనియాడారు. చిత్ర హీరో సుదీప్‌సాయి, రచయిత పైడి శంకరరావులను సత్కరించారు. ఈ చిత్రంలో నగరానికి చెందిన హీరోయిన్‌గా నిరోషా, ఫణిస్వామి, వై.అప్పారావు, కోరుకొండ రంగరావు,వేముల భాస్కరాచారి, పైడిరాజు,ఎంటీ రాజు, బేబీ సాత్విక నటించారు.



సుదీప్‌సాయిని సత్కరిస్తున్న పుదుచ్చేరి సీఎం ఎన్.రంగస్వామి

ఉనికిలో లేని చేతిపంపులు!

డాబాగార్డెన్స్, సెప్టెంబరు 23 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ పరిధి 31వ వార్డులో చేతిపంపులు ఉన్నాయో? లేదోనన్న సందేహం స్థానికులకు కలుగుతుంది. డాబాగార్డెన్స్, కృష్ణాగార్డెన్స్, ఇన్‌కంటాక్స్ రోడ్డు, లక్ష్మీ స్ట్రీట్ ప్రాంతాల్లోని చేతి పంపులు ఎక్కడ ఉన్నాయో వెతుక్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. నిత్యం ఈ ప్రాంతాల్లోని పాదచారులు, వృద్ధులు, పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటోంది. ఎత్తు ప్రాంతం కావడంతో కొందరు చేతి పంపుల ద్వారా నీటిని తాగేందుకు, మరికొంత మంది స్థానికులు తమ అవసరాలకు వెళ్లి నీరు పట్టుకుందామంటే అసలు సమస్య తలెత్తుతోంది. చేతిపంపు ఉండే ప్రాంతం శుభ్రంగా ఉంటేనే కానీ బిందెలతో నీళ్లు పట్టుకొని వెళ్లలేరు. అదే విధంగా దాహార్తి తీర్చుకోవాలనుకునే వారు బోరింగ్ వద్దకు వెళ్లి మోకాళ్ల వరకు కూర్చుంటేనే ఆ నీరు తాగేందుకు అవకాశం ఉంటుంది. కానీ ఆయా ప్రాంతాల్లోని పరిసరాలన్నీ అపరిశుభ్రంగా, కొన్ని ఏకంగా వెళ్లేందుకు అవకాశం లేకుండా ఉన్నాయి. సంబంధిత అధికారులు తక్షణమే పర్యవేక్షించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



టూటౌన్ పోలీస్‌స్టేషన్ గోడకు అనుకుని ఉన్న చేతిపంపు



లక్ష్మీస్ట్రీట్ మలుపులోని కాలువ మధ్యలో వృథాగా చేతిపంపు

రేషన్ డిపోలకు అరకొరగా బియ్యం

... 5వ పేజీ తరువాయి

తేదీన మర్రిపాలెం, వడ్లపూడి, భీమిలి, ఆనందపురం, పద్మనాభంలలో గల స్టేజ్-2 గోదాముల నుంచి డిపోలకు సరఫరా మొదలెడతారు. నెలాఖరుకు దాదాపు పూర్తిచేస్తారు. జిల్లాలో ఎఫ్‌సీఐ గోదాములతో పాటు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి మిల్లర్లు ఈ గోదాములకు బియ్యం పంపుతారు. అయితే రెండు నెలల క్రితం బియ్యం సరఫరా ప్రక్రియకు సంబంధించి ఆన్‌లైన్ విధానంలో మార్పులు చేశారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు, విశాఖలో ఎఫ్‌సీఐ గోదాముల నుంచి బియ్యం సరఫరా కావాలంటే తొలుత ఆ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తేనే బిల్లు జనరేట్ అవుతుంది. అయితే కొత్తగా అమలుచేసిన ఆన్‌లైన్ విధానం మొరాయించడంతో గత నెల బియ్యం సరఫరాలో ప్రతిష్టంభన నెలకొంది. గోదాముల నుంచి డిపోలకు సకాలంలో బియ్యం సరఫరా కానందున సెప్టెంబరు నెలలో కార్డుదారులకు సరకులు అందించడంలో జాప్యం జరిగింది. దీంతో డీలర్లు, కార్డుదారుల మధ్య కొన్నిచోట్ల వివాదాలు వచ్చాయి. ఆన్‌లైన్ ఇబ్బందులను పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు నివేదించారు. అయినా ఈ నెల కూడా సమస్య పరిష్కారం కాలేదు.

నగరంలో 225 డిపోలకు మర్రిపాలెం గోదాము నుంచి ప్రతినెలా 2,700 టన్నుల బియ్యం సరఫరా కావాల్సి ఉండగా, గత నెలలో ఉన్న స్టాకుతోపాటు ఇంతవరకు 1,300 టన్నులు మాత్రమే పంపిణీ జరిగింది. మరో 24 గంటలు మాత్రమే సమయం ఉంది. ఆన్‌లైన్ సమస్య పరిష్కరిస్తే తప్ప డిపోలకు బియ్యం సరఫరాలో ఇబ్బందులు తొలగవని డీలర్లు వాపోతున్నారు. ఇదిలావుండగా నగరంలో సుమారు 30 రేషన్ డిపోలను పలు కారణాల వల్ల సమీపంలో డిపోలకు అటాచ్ చేశారు. ఈ షాపులకు ఇంతవరకూ సరకులు సరఫరా జరగలేదు. సరకులు సరఫరా చేసేందుకు ఆన్‌లైన్ పోర్టల్‌లో ఆయా షాపుల నంబర్లు కనిపించాలి. కానీ ఆయా షాపుల నంబర్లు కనిపించకపోవడంతో గోదాముల నుంచి సరకు కేటాయింపు జరగలేదని డీలర్లు చెబుతున్నారు.

పాత్రికేయులు ఆరోగ్యంపై దృష్టి సారించాలి : సీపీ

సీతంపేట, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : విధి నిర్వహణలో ఒత్తిడితో పని చేసే పాత్రికేయులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని విశాఖ నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబత్ర బాగ్చి పిలుపునిచ్చారు. ఇటీవల పాత్రికేయులు గుండెపోటుతో మరణిస్తున్న సంఘటనలు తనను తీవ్రంగా కలచి వేస్తోందని సీపీ అవేదన వ్యక్తం చేశారు. ద్వారకానగర్‌లో గల పౌరగ్రంథాలయంలో ఆదివారం నిర్వహించిన స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీ విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సీపీ చేతుల మీదుగా నూతన కార్యవర్గ సభ్యులకు గుర్తింపు కార్డులను అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు బండారు అశోక్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ జర్నలిజం అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ నాగనబోయిన నాగేశ్వరరావు, తదితరులు చేతుల మీదుగా సీపీ శంఖబ్రత బాగ్చికి సన్మానించారు.

రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్

సీతంపేట, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ద్వారకా పోలీసు స్టేషన్ పరిధిలో గల రౌడీషీటర్‌లందరూ పండుగ పూట కుటుంబ సభ్యులతో ఉంటూ గడపాలని, పండుగల్లో మండపాల వద్దకు వెళ్లి గొడవలు చేస్తే వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవన్నీ, చిన్న గొడవ చేసిన సహించేది లేదని స్టేషన్ సీఐ వెంకటరమణ రౌడీషీటర్లకు హెచ్చరికలు జారీ చేశారు. ఆదివారం స్టేషన్ పరిధిలో గల రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ ధర్మేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ

డాబాగార్డెన్స్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. ఇటీవల నిర్వహించిన మోడ్రన్ పెంటాథలాన్, బయాథలాన్ ఒలింపిక్ క్రీడల్లో నగరానికి చెందిన ఆర్. బైద్య సూర్య ప్రకాశ్ 5వ స్థానంలో నిలిచారు. ఈమేరకు సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో విద్యార్థిని సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నచ్చిన అంశాల్లో రాణించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సాహించాలని సూచించారు. డీఈఓ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ చిన్నారులు క్రీడలు, సృజన్మాతక అంశాల్లో పాల్గొనాలన్నారు. సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని చెప్పారు.

విశాఖ వేలీ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వరీ ప్రభాకర్ మాట్లాడుతూ చిన్నారుల్లో ఉన్న ప్రతిభాపాటలను గుర్తిస్తే ఉన్నతవంతులుగా ఎదుగతారని తెలిపారు.


సచివాలయాల్లో పత్రం తీసుకోలేని దుస్థితి

- ప్రింటర్లు మరమ్మతుకు గురవడంతో ధ్రువపత్రాలు ఇవ్వలేని పరిస్థితి
- మూడేళ్లుగా పట్టించుకోని నాథుడే లేడు
- ఇబ్బంది పడుతున్న సిబ్బంది, ప్రజలు

జ్ఞానాపురం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : జోన్-5 పరిధిలోని మొత్తం 120కి పైగా సచివాలయాలు ఉన్నాయి. కానీ అక్కడ ఏ సేవకు సంబంధించిన ధ్రువపత్రం తీసుకోవాలన్నా వీలు కాదు. ఎందుకంటే.. గత మూడు సంవత్సరాలుగా సచివాలయాలకు అందించిన ప్రింటర్లు మొరాయించాయి. వాటికి మరమ్మతులు చేసే నాథుడు లేదు. సచివాలయాలు మానసపుత్రులు అని గొప్పలు చెప్పుకున్న గత ప్రభుత్వం కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. ఆ తర్వాత కూటమి ప్రభుత్వం మారినా ఎలాంటి మార్పులేదు. ఎడ్యుకేషన్ కార్యదర్శులు, మిగతా కార్యదర్శులు వారి సొంత సొమ్ముతో తాత్కాలిక మరమ్మతులు చేయించేవారు. కానీ మళ్లీ మొదటికి వచ్చేసరికి పూర్తిగా వదిలేశారు. ఈ పరిస్థితి ఒక్క జోన్-5లోనే కాకుండా జీవీఎంసీ పరిధిలోని చాలా ప్రాంతాల్లో ఉంది.

ఒక్క జోన్-5 పరిధిలోని కేవలం 10 శాతం మాత్రమే అందుబాటులో ఉన్నాయి. పోనీ కంప్యూటర్లు అయినా పని చేస్తాయా అంటే... అదీ లేదు. ప్రజల నుంచి వచ్చే స్పందనలు, రెవెన్యూనుంచి వచ్చే ధ్రువపత్రాలు కాని, అస్తి పన్ను, నీటిపన్నుకు సంబంధించిన అన్ని దరఖాస్తులను వారి సొంత మొబైల్స్‌లో చేస్తున్నారు. దీంతో సమయం వృథా అవతోందని వారు వాపోతున్నారు.

సంక్షేమ పథకాల కోసం సచివాలయం ద్వారా తీసుకునే కుల, ఆదాయ వంటి ధ్రువపత్రాలు ప్రింటర్లు పని చేయకపోవడంతో చేసేది లేక దరఖాస్తుదారులు బయట నెట్‌సెంటర్ల వద్ద వ్యయప్రయాసలు పడి ప్రింట్ తీసుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ఇప్పటికైనా సచివాలయాల్లో ప్రింటర్లు, కంప్యూటర్లు అందుబాటులో ఉండే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



మరమ్మతులకు గురైన కంప్యూటర్, ప్రింటర్



సచివాలయంలో పని చేయని ప్రింటర్

నేటి నుంచి సాయిధ్యాన మందిరం వార్షికోత్సవం



ఆలయంలో కొలువైన సాయిబాబా



రైల్వే న్యూ కాలనీలోని సాయి ధ్యానమందిరం

అక్కయ్యపాలెం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : రైల్వే ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న సాయిబాబా ధ్యానమందిరం వార్షికోత్సవం మంగళవారం నుంచి అక్టోబరు 2వ తేదీ వరకూ నిర్వహించనున్నట్టు ఆల య వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు తెలిపారు. మంగళవారం ఉదయం విఘ్నేశ్వర పూజ, స్వామివారికి పంచామృతాభిషేకం, భక్తుల స్వహస్తాలతో నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి, శారదామాత అమ్మవారికి పంచామృతాభిషేకం, జలాభిషేకం చేపట్టనున్నట్టు చెప్పారు. 1వ తేదీన భక్తుల స్వహస్తాలతో స్వామివారికి విశేష అభిషేకాలు ఉదయం 8 గంటల నుంచి భక్తుల స్వహస్తాలతో కుంజర మహా గణపతి స్వామి వారికి, కూర్మనాథ స్వామివారికి పూజ, అర్చన జరుగుతుందన్నారు. 2వ తేదీన విజయదశమి వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఉదయం 6 నుంచి విఘ్నేశ్వర పూజ, పంచామృతాభిషేకం, రుద్రాక్షల పూజ జరుగుతుందని తెలిపారు. బాబా 107వ మహా సమాధి (పుణ్యతిధి) సందర్భంగా మధ్యాహ్నం 2-30 గంటలకు బాబాకు దీపారాధన నిర్వహించనున్నట్టు చెప్పారు.

మహిళలు ఆరోగ్యంపై అశ్రద్ధ చేయవద్దు : బీజేపీ నేత దీపికాశ్యామల

మురళీనగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : మహిళలు పని ఒత్తిడితోనో, కుటుంబ బాధ్యతల్లో సమయం లేకనో తమ ఆరోగ్యంపై అశ్రద్ధ చేయకూడదని బీజేపీ ఉత్తర నియోజకవర్గ ఇన్‌చార్జి దీపికాశ్యామల పేర్కొన్నారు. జీవీఎంసీ 50వ వార్డు మురళీనగర్ ప్రైమరీ హెల్త్ సెంటరులో డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు పర్యవేక్షణలో సోమవారం జరిగిన స్వస్థనారీ సశక్తి కుటుంబ అభియాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఉచితంగా అందించే వైద్య సేవల్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సునీల్ అగర్వాల్, టీడీపీ 50 వార్డు అధ్యక్షుడు ఎస్.వరప్రసాద్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం



పోషణ్ మహా కార్యక్రమంలో పాల్గొన్న శ్యామలాదీపిక, అంగన్‌వాడీ సిబ్బంది

కంచరపాలెం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్వర్యంలో నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సంపూర్ణ పోషకాహారం పంపిణీ చేయబడుతుందని బీజేపీ నాయకురాలు శ్యామలాదీపిక పేర్కొన్నారు. జీవీఎంసీ 47వ వార్డులోని కప్పరాడలో అంగన్‌వాడీలు, అర్బన్ హెల్త్ సెంటర్ సంయుక్తంగా సోమవారం నిర్వహించిన పోషణ్ మహాన్ కార్యక్రమంలో శ్యామలా దీపిక, సునీల్ అగర్వాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారం వల్ల కలిగే ప్రయోజనాలును వివరించారు. హెల్త్ సెంటర్స్ ద్వారా అందిస్తున్న ఉచిత వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ వివరాలను స్థానికులకు వివరించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ జ్యోతి, డాక్టర్ దివ్యగౌతమి. అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పిఠాపురం కాలనీలో ఆస్పత్రి నిర్మాణమెన్నడో..?

- రూ.1.6 కోట్ల నిధులతో రెండంతస్థుల భవన నిర్మాణానికి ప్రతిపాదనలు
- పార్కు స్థలంలో నిర్మాణానికి యత్నించడంతో న్యాయపర సమస్యలు
- ప్రస్తుతం ఇరుకు గోడౌన్‌లో నిర్వహణ
- సక్రమంగా అందని వైద్య సేవలు
- అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదంటూ స్థానికుల అసంతృప్తి


యూపీహెచ్‌సీ భవవ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన స్థలం

మద్దిలపాలెం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 22వ వార్డు పిఠాపురం కాలనీ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్‌సీ) నిర్మాణం కలగానే మిగిలిపోతోంది. వార్డులో ఆస్పత్రి నిర్మాణానికి నాలుగేళ్లుగా అడ్డంకులు ఎదురవుతూనే ఉన్నాయి. 2021లో మంజూరైన పిఠాపురం కాలనీ యూపీహెచ్‌సీ మారికవలసలో ఏర్పాటు చేశారు. దీనిపై ఉన్నతాధికారులు ఫిర్యాదులు వెళ్లడంతో పిఠాపురం కాలనీలో భవనాలు లేనందున మారికవలసలో ఏర్పాటు చేసినట్టు జిల్లా అధికారులువివరణ ఇచ్చి చేతులు దులుపుకున్నారు. అయితే పిఠాపురంకాలనీలోనే ఆస్పత్రి ఏర్పాటు చేయాలన్న డిమాండ్ పెరగడంతో వార్డులోని ఖాళీ స్థలాలు పరిశీలించారు.స్థలం ఏర్పాటు, నూతన భవన నిర్మాణం ఇవన్నీ జరిగేందుకు ఏడాదిన్నర సమయమైనా పడుతుందని, అప్పటి వరకూ తాత్కాలికంగా అద్దె భవనంలో ఆస్పత్రి ఏర్పాటు చేయాలని వైద్యాధికారులు నిర్ణయించారు. ఈ మేరకు పీతలవానిపాలెం ఇరుకు సందులోని ఓ ఇల్లు అద్దెకు తీసుకుని ఆస్పత్రి ప్రారంభించారు.

రూ.1.6 కోట్లతో భవన నిర్మాణానికి శంకుస్థాపన..

పిఠాపురం కాలనీ కళాభారతి పార్కుకు ఆనుకుని ఉన్న జీవీఎంసీ భవనం శిథిలావస్థకు చేరుకొంది. ఈ భవనం తొలగించి రెండు అంతస్తుల నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించారు. మొదటి అంతస్తులో యూపీహెచ్‌సీ, రెండో అంతస్తులో సచివాలయాలు, వార్డు కార్యాలయం ఏర్పాటుకు రూ.1.6 కోట్లు మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో ఆరు నెలల కిందట నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అయితే పాత భవనం ఉన్న స్థలంలో కాకుండా దాదాపు 500 గజాల పార్కు స్థలాన్ని ఆక్రమించుకొని నూతన భవన నిర్మాణం చేసేందుకు అధికారులు ప్రయత్నించారు. అందుకోసం పార్కులో క్రీడా పరికరాలు ధ్వంసం చేసి, కళావేదిక కూడా కూల్చే ప్రయత్నం చేయగా, కాలనీ వాసులు అడ్డుకున్నారు. అంతేకాకుండా పార్కుస్థలం ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టడంపై హైకోర్టులో కేసు వేశారు. పార్కు స్థలంలో నిర్మాణాలపై హైకోర్టు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసి పనులు నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో యూపీహెచ్‌సీ నిర్మాణం నిలిచిపోయింది. పాత భవనం స్థలంలోనే నిర్మాణాలు చేపట్టి ఉంటే ఇప్పటికీ సగం పనులు జరిగిపోయేవని, అధికారుల అత్యుత్సాహం వల్ల ఆస్పత్రి నిర్మాణం నిలిచిపోయిందని స్థానికులు విమర్శిస్తున్నారు.

అందని వైద్య సేవలు..

జీవీఎంసీ పరిధిలోనే పెద్దదైన 22వ వార్డు ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షలామారింది. ఇక్కడ ఏర్పాటు చేయాల్సిన ఆస్పత్రి మారికవలస తరలించడం, ఆ తర్వాత ఇక్కడ ఆస్పత్రి నిర్మాణంపై అధికారులు, ప్రజాప్రతినిధుల్లో చిత్తశుద్ధి కొరవడడంతో పిఠాపురం కాలనీలో యూపీహెచ్‌సీ ఏర్పాటు కావడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నూతన భవనం నిర్మించి వైద్యం అందిస్తారనుకుంటే కోర్టు కేసు కారణంగా పనులు నిలిచిపోయాయి. కనీసం అందరికీ అందుబాటులో ఉండేవిధంగా ప్రధాన సెంటర్‌లో ఆస్పత్రి ఏర్పాటు చేశారంటే అదీలేదు. బైకులు కూడా తిరగలేని ఇరుకు సందులో ఆస్పత్రి ఏర్పాటు చేశారు. అక్కడ ఏడుగురు సిబ్బంది ఉన్నారు. కానీ ఫలితం లేదు. వార్డుకు ఓ మూలన ఉండడంతో రోగులు పెద్దగా ఆస్పత్రికి వెళ్లే పరిస్థితి లేదు. నెలకు వంద ఓపీ నమోదు కావడం లేదంటే ఆస్పత్రి సేవలు ఏ విధంగా అందుతున్నాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఆస్పత్రి లోపలకు గాలి, వెలుతురు రాక రెండు నిమిషాలు కూడా ఉండలేని పరిస్థితి ఉంటుంది. ఆస్పత్రి నిర్మాణం దేవుడెరుగు, కనీసం అందరికీ అందుబాటులో ఉండే విధంగా, ముఖ్యంగా గాలి, వెలుతురు వచ్చే భవనంలో ఆస్పత్రి ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



పీతలవానిపాలెంలోని ఓ ఇంట్లో ఏర్పాటు చేసిన ఆస్పత్రి

గూగుల్ డేటా సెంటర్ భూములకు పరిహారం పెంపు

- ఎకరాకు రూ.2.55 లక్షలు
- భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు


ఆర్డీవో, రైతుప్రతినిధులతో మాట్లాడుతున్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఆనందపురం మండలం తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం సేకరిస్తున్న భూముల పరిహారాన్ని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఎంవీపీ కాలనీలోని తన కార్యాలయంలో సోమవారం ఆయన ఆర్డీవోతో కలిసి సంబంధిత రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా మాట్లాడుతూ భూసేకరణ సమయంలో ఉన్న మార్కెట్ విలువను పెంచడం ఇప్పటి వరకై ఎక్కడా జరగలేదని, రైతుల విజ్ఞప్తిని సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో ఎకరానికి రూ.2.55 లక్షలు పెంచారని వెల్లడించారు. ప్రస్తుతం తర్లువాడలో ఎకరా స్థలం ప్రభుత్వ మార్కెట్ ధర రూ.17లక్షలు ఉందని, దీనికి రెండున్నర రెట్లు మొత్తాన్ని పరిహారంగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తాజాగా పెంచిన ధర వల్ల డి పట్టా రైతులకు ఎకరానికి రూ. 6.37 లక్షలకు విలువ పెరుగుతుందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇస్తామని, ఉపాధి కోసం షాపింగ్ కాంప్లెక్సు నిర్మించి అందులో షాపులు కేటాయిస్తామని అన్నారు. అలాగే ఇళ్ల నిర్మాణం కోసం 3 సెంట్లు చొప్పున ఇంటి స్థలం ఇస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనుబాబు, తర్లువాడ సర్పంచ్ టీఆర్‌బీ నాయుడు, మజ్జి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ సవరణ ప్రయోజనాలపై అవగాహన సదస్సు


మహిళలకు అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య

వెంకోజీపాలెం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రేట్లు తగ్గించడం వల్ల నిత్యావసర వస్తువులు అందుబాటులోకి వచ్చి పేద, మధ్య తరగతి వర్గాలకు ప్రయోజనం కలిగిందని 15వ వార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్వాక్రా మహిళలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని కొత్త వెంకోజీపాలెంలోని భూలోకమాత ఆలయం వద్ద సోమవారం కార్పొరేటర్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీవిద్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డ్వాక్రా మహిళలకు దసరా కానుకగా అనేక పథకాలు మహిళలకు అందజేస్తున్నారని, ఇందులో భాగంగా డ్వాక్రా మహిళల పిల్లల చదువుకు, ఆడ పిల్లల వివాహానికి పావలా వడ్డీకే రూ.లక్ష రూపాయలు రుణం శ్రీనిధి పథకం కింద త్వరలోనే ఇస్తామని హామీ ఇచ్చారని వివరించారు. డ్వాక్రా మహిళలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అండర్‌గ్రౌండ్ సమస్య పరిష్కారం


మేన్‌హోల్‌కు మరమ్మతులు చేస్తున్న పారిశుధ్య సిబ్బంది

వెంకోజీపాలెం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 15వ వార్డు పాత వెంకోజీపాలెం జంక్షన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మేన్‌హోల్ పొంగి మురుగునీరంతా రోడ్డు ప్రవహిస్తుండడంతో పారిశుధ్య సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. కొండవాలు ప్రాంతం నుంచి వచ్చే మురుగునీటి పైపులైను పైపులు చిన్నవిగా ఉండడం వలన ఎప్పటికప్పుడు ఈ సమస్య పునరావృతం అవుతోందని, పైపులైన్‌ను పునరుద్ధరించి, పెద్ద పైపులను అమర్చి త్వరలోనే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని కార్పొరేటర్ శ్రీవిద్య పేర్కొన్నారు.


మరమ్మతులు చేయక ముందు పరిస్థితి

భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ

- ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు
- మండపాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భక్తి కార్యక్రమాలు


సరస్వతి రూపంలో అమ్మవారు


కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు


సరస్వతి పూజలో పాల్గొన్న విద్యార్థులు, ఉత్సవ నిర్వాహకులు

వెంకోజీపాలెం, సెప్టెంబరు 29(ఆంధ్రజ్యోతి) : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం వాడవాడలా సరస్వతి పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హెచ్‌బీకాలనీ సంజయ్‌గాంధీ కాలనీలోని కనకదుర్గా ఆలయంలో అమ్మవారిని సరస్వతి రూపంలో అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ప్రక్కన్న నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల మండపంలో చిన్నారులతో సామూహిక సరస్వతి పూజలు నిర్వహించారు. సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని సరస్వతి పూజను చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ మళ్ల అప్పలరాజు, అసోసియేషన్ సభ్యులు నారాయణ, మురళి, సూర్యనారాయణ, మళ్ల దుర్గా తదితరులు పాల్గొన్నారు. పాత వెంకోజీపాలెంలోని శ్రీ సీతారామాలయంలోని వేంచేసి ఉన్న సరస్వతి అమ్మవారి ఆలయంలో తెల్లవారు జామునుంచి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రంపా రామ్మోహన్‌శర్మ పిల్లలతో సరస్వతి జరిపించారు. హెచ్‌బీకాలనీ శివాలయం సముదాయంలో వేంచేసి ఉన్న సరస్వతి ఆలయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులతో అక్షరాభ్యాసాలను చేశారు.

108 మందితో కుంకుమ పూజలు

వెంకోజీపాలెం : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం ఎంఎంటీసీ కాలనీలోని ఏపీఎస్ఈబీ కాలనీలో 108 మంది మహిళలతో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మవారిని భక్తితో కొలుస్తూ మహిళలంతా కుంకుమాభిషేకాలను చేశారు. లలితా సహస్రం చదువుతూ, అమ్మవారి పాటలను ఆలపించారు. కార్యక్రమంలో ఏపీఎస్ఈబీ కాలనీ అసోసియేషన్ గౌరవ ఛైర్మన్ సింహాద్రిరాజు, ఛైర్మన్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

మద్దిలపాలెంలో..

మద్దిలపాలెం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : పీతలవానిపాలెంలోని శ్రీకృష్ణ యువజన సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న దేవీశరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా సోమవారం సరస్వతీదేవి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో 600 మంది విద్యార్థులు పుస్తకాలు, పూజాసామగ్రితో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో దుర్గాదేవి, సరస్వతీదేవీలకు పూజలు చేసి విద్యార్థుల కోరికలు నెరవేరాలని ఆశీర్వదించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు పీతల గోవింద్, పీతల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డస్ట్‌బిన్‌లో అమ్మవార్ల ఫొటోలు, పూజా సామగ్రి

- గుర్తుతెలియని వ్యక్తుల దుశ్చర్య
- భక్తుల విస్మయం


డస్ట్‌బిన్‌లో పడి ఉన్న దేవుళ్ల ఫొటోలు, పూజా సామగ్రి


వేపచెట్టుకు వద్ద పూజలు చేస్తున్న మహిళలు

మద్దిలపాలెం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 22వ వార్డు పిఠాపుం కాలనీ బజార్ వద్ద పదేళ్లుగా పూజలు అందుకుంటున్న అమ్మవార్ల ఫొటోలు, పూజా సామగ్రిని గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం డస్ట్‌బిన్‌లో పారవేశారు. దేవీనవరాత్రుల వేళ ఇలా జరగడం అపశుభం అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము పూజలు చేస్తున్న అమ్మవారి పటాలను సచివాలయ సిబ్బంది, పారిశుధ్య సూపర్‌వైజర్లే చెత్తకుప్పలో వేశారని ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పిఠాపుం కాలనీ బజార్ వద్ద వేపచెట్టుకు గోపురం పెట్టి అందులో దుర్గాదేవి, కనకమహాలక్ష్మీ అమ్మవార్ల చిత్రపటాలు ఏర్పాటు చేసి పదేళ్లుగా పూజలు చేస్తున్నారు. ప్రతి రోజూ బజార్‌లో వ్యాపారాలు చేసే మహిళలు, వాంబే కాలనీ నివాసులు వేపచెట్టుకు పసుపుకుంకుమ పూసి అమ్మవార్లకు పూజలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా వేపచెట్టుకు గాజులు కట్టి కోరికలు తీరుతాయని వారి విశ్వాసం. భక్తిశ్రద్ధలతో వేడుకుంటున్న అమ్మవార్ల పటాలు, గోపురం, గాజులను తీసి డస్ట్‌బిన్‌లో పారేయడంతో వారంతా ఆందోళన వ్యక్తం చేశారు.

వేపచెట్టుకున్న అమ్మవార్ల పటాలను సచివాలయ సిబ్బందే పీకి పారేశారని వారిపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామని తెలిపారు. అనంతరం వేపచెట్టుకు శాంతి పూజలు నిర్వహించారు.

కేర్‌లో హృద్రోగ పరీక్షలకు స్మార్ట్ ప్యాకేజీ



వివరాలు వెల్లడిస్తున్న కేర్ వైద్యులు సీవీ రావు, కేర్ ఆస్పత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మయూఖ్ చౌదరి తదితరులు

ఆరిలోవ, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : దైనందిన జీవన విధానంలో గుండె జబ్బులు కేవలం వృద్ధులకే పరిమితం కాకుండా యువకులకు సైతం వస్తున్నాయని, ఇది దురదృష్టకరమని కేర్ హాస్పిటల్ ఇంటర్వెన్షన్ కార్డియాలజిస్టు, క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ సీవీ రావు పేర్కొన్నారు. అంతర్జాతీయ హృదయ దినోత్సవం సందర్భంగా ఆరిలోవ హెల్త్ సిటీలో గల కేర్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గుండె పరీక్షలకు రాయితీతో కూడిన ప్యాకేజీలో కేర్ హాస్పిటల్‌లో ప్రారంభించినట్టు తెలిపారు. ఇటీవల నిశ్శబ్ద హృద్రోగం వల్ల అకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. దీని నుంచి రక్షణకు ప్రతి వ్యక్తి గుండెకు సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కేర్ ఆస్పత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మయూఖ్ చౌదరి మాట్లాడుతూ ప్రివెంటీవ్ కార్డియాక్ కేర్ కోసం అతి తక్కువ ధరలతో ఉన్న ప్రత్యేక హార్ట్ ప్యాకేజి ప్రారంభించినట్టు తెలిపారు. రూ.999కు ఈ ప్యాకేజీలో షుగర్, కొలెస్ట్రాల్ ఈసీజీ, టీఎంటీ, 2డి ఎకో, డాక్టర్ కన్సల్టెంట్ పొందవచ్చన్నారు. ఈ ప్యాకేజి డిసెంబరు 31 వరకు అందరికీ అందుబాటులో ఉంటుందని చెప్పారు. గుండె ప్రమాద కారకాలను ముందుగా గుర్తించడంతో పాటు, సకాలంలో నివారణ చర్యలు తీసుకోవడానికి ఈ ప్యాకేజి ఉపయోగపడుతుందన్నారు.

హృద్రోగంపై అప్రమత్తత అవసరం

- 'మెడికవర్' ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న మెడికవర్ వైద్యులు, సిబ్బంది, నగర వాసులు

బీచ్‌రోడ్డు, సెప్టెంబర్ 29, (ఆంధ్రజ్యోతి) :గుండె జబ్బుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ అరుణ్ కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా సోమవారం మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆర్కే బీచ్ రోడ్డులో హృద్రోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. పొగాకు వినియోగం, అధిక రక్తపోటు, చక్కెర వ్యాధి, అధిక ఒత్తిడి గుండెకు ప్రమాదకరంగా మారుతాయన్నారు. ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకొని గుండె ఆరోగ్యం పరిరక్షించుకోవాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక మరణాలకు గుండె జబ్బులే కారణమన్నారు. ప్రతి రోజు గంటపాటువ్యాయామం చేయడం, సరైన పోష్టికాహారం తీసుకోవడం, ఆరోగ్య అలవాట్లు పాటించడంతో గుండె జబ్బులను నివారించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా కాళీమాత దేవాలయం నుంచి వైఎంసీఏ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు ఎ.సురేష్, రంగనాయకులు, శ్రీకర్ సమీరనందన్, అశ్విన్‌కుమార్ పాండా, డాక్టర్ సీహెచ్‌ఎస్ రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **ఓజీ** : మెలోడి, శారదా, జగదాంబ, రమాదేవి, సంగం, శరత్, లీలామహల్, శ్రీరామ, కిన్నెర, కామేశ్వరి, గోకుల్, వెంకటేశ్వర-1,2, శ్రీకన్య-2, శ్రీకన్య హెవెన్-3, మోహిని, మినీ మోహిని (గాజువాక), శ్రీకాంతి, ఊర్వశి (కంచరపాలెం), సుకన్య, మౌర్య (గోపాలపట్నం), ఎస్.వి.సి.లిఖిత (శ్రీహరిపురం)
- **మిరాయి** : లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), నటరాజ్-1(పెందుర్తి), కన్య (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **కిష్కిందపురి** : శ్రీరామా, నరసింహ (గోపాలపట్నం), (గాజువాక),
- **ఘాటీ** : గోకుల్, ముక్తాస్, (గాజువాక)
- **మహావతార్ నరసింహ** : లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 25, వంకాయలు (తెలుపు) 38, వంకాయలు (నలుపు) 26, బెండకాయలు 24, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 40, బీరకాయలు 32, ఆనపకాయ 22, కాలీఫ్లవర్ 32, క్యాబేజి 18, క్యారెట్ 46, దొండకాయలు 36, బంగాళ దుంపలు 19, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 70, బరబాటి 34, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 60, బద్దచిక్కుడు 50, దోస కాయలు 20, వెల్లుల్లి (పెద్దవి) 65, కొబ్బరికాయ (పెద్దది) 40, బీన్స్ (పెన్సిల్) 60, కీరదోస 32, కాప్సికమ్ 58, పొట్లకాయ (పెద్దది) 24, చేమ దుంపలు 34, చిలగడదుంపలు 36, కంద 44, దేముడుచిక్కుడు 60, గోరు చిక్కుడు 30, కూర పెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 200, కొండఉసిరి 80, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 5, పాలకూర (కట్ట) 5, తోటకూర (కట్ట) 5, మామిడికాయలు 70, బూడిద గుమ్మడి కాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 80, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 70.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	520
విజయనగరం	524
శ్రీకాకుళం	524

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	115
లైవ్ ధర	135
విత్ స్కిన్	240
స్కిన్‌లెస్	250

జీకేడీకి వీసీ అభినందన



డాక్టర్ జీకేడీ ప్రసాదరావును అభినందిస్తున్న ఏయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

విశాఖపట్నం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఏయూ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగం ఫ్యాకల్టీ డాక్టర్ జీకేడీ ప్రసాదరావును ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రసాదరావుకు గుర్రంజాషువా పురస్కారం ప్రధానం చేసిన సందర్భంగా ఆయనను అభినందించారు. వర్సిటీలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ. నరసింహారావు, వర్సిటీ ఫ్యాకల్టీ ఆచార్య కె.రాజేంద్రప్రసాద్, కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగాధిపతి ఆచార్య జాలాది రవి తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడి ప్రాంగణంలో విశాఖ స్టీల్‌ప్లాంటు కార్మికుల నిరసన

- తొలగించిన కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్
- ఘటనపై ఆరా తీస్తున్న పోలీసు అధికారులు
- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన


నిరసన తెలుపుతున్న వ్యక్తి

విజయవాడ, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : విశాఖపట్నం స్టీల్ ఫ్యాక్టరీలో తొలగించిన కాంట్రాక్టు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా మహోత్సవాల్లో దుర్గమ్మను దర్శించుకునడానికి ఆదివారం వచ్చిన కొందరు ఐక్యకార్యాచరణ సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగుచూసింది. తమ డిమాండ్లకు సంబంధించిన నినాదంతో జిరాక్స్ తీసిన కాపీలను ఆలయ ప్రాంగణంలో ప్రదర్శించారు. వందల మంది పోలీసులు ఆలయం దగ్గర బందోబస్తు నిర్వహిస్తున్నప్పటికీ, కార్మికులు వాటిని ప్రదర్శించగలిగారు. తమ డిమాండ్లతో ఉన్న కాగితాలను చూపిస్తున్న ప్రదేశంలో పదుల సంఖ్యలో పోలీసులు ఉన్నారు. పోలీసుల కళ్ళుగప్పి ఐక్యకార్యాచరణ సంఘం నాయకులు ఏ విధంగా వ్యవహరించారన్న దానిపై పోలీసు ఉన్నతాధికారులు, నిఘా వర్గాలు ఆరా తీస్తున్నారు. విశాఖ ఉక్కు నిర్వాసిత కాంట్రాక్ట్ లేబర్ యూనియన్, విశాఖ ఉక్కు నిర్వాసిత ఐక్య సంఘం రెండింటి పేరును జిరాక్స్ కాపీలపై రాశారు. ఎంతమంది వచ్చారనేది స్పష్టంగా తెలియనప్పటికీ వీఐపీ స్కానింగ్ పాయింట్ దగ్గర సుమారు పది మంది వరకు కాగితాలు పట్టుకుని భక్తుల మధ్యలో కలిసిపోయారని తెలుస్తోంది. ఈ ఘటన సమాచారం తెలుసుకున్న పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. స్టీల్‌ప్లాంటులో గత ఏడాది సెప్టెంబరులో ఉద్యోగులను తొలగించే ప్రక్రియ చేపట్టింది. అస్తవ్యస్త విధానాలపై అక్కడ కార్మిక సంఘాలు నిరవధిక ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే తమ ఇష్టదేవత కనకదుర్గమ్మను కూడా వారు తమ ఉద్యోగాలు తిరిగి వచ్చేలా చేయాలని కోరుకున్నట్టు తెలుస్తోంది.




సరస్వతీదేవి అలంకరణలో కన్యకా పరమేశ్వరి (ఇన్‌సెట్లో) పూజలో పాల్గొన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు



తుమ్మడిపాలెంలో పూజలు చేస్తున్న చిన్నారులు

సరస్వతీదేవిగా దుర్గమ్మ

వైభవంగా కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

మహారాణిపేట, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : వన్‌టౌన్‌లోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు సరస్వతీదేవిగా భక్తులకు సోమవారం దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారి మూల విరాట్‌కు పాలు, పెరుగు, గంధం, పసుపు కుంకుమ, ఇతర సుగంధ ద్రవ్యాలు, పండ్ల రసాలతో కలిపి అభిషేకం జరిపారు. అనంతరం పలు పూలతో సరస్వతీదేవిగా అలంకరించి, భక్తులకు దర్శనాలు కల్పించారు. ఆలయ ఆవరణలో 1500 మంది విద్యార్థులతో ఉదయం నుంచి సాయంత్రం వరకు సరస్వతీ పూజ నిర్వహించారు. ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా సామగ్రిని ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆరిశెట్టి దినకర్ అందజేశారు. అమ్మవారు మంగళవారం మహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు,

సీతంపేటలో..

సీతంపేట : గ్రేటర్ విశాఖ 25వ వార్డు సీతంపేటలో ఉన్న పార్వతీ ఈశ్వరాలయంలో అమ్మవారిని సరస్వతీదేవి అలంకరణలో పూజించారు. ఆలయ అర్చకులు శివాజీ శర్మ, భాస్కర్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్స్‌లో ఉన్న షిర్డీ సాయిబాబా, వెంకటేశ్వర స్వామి, అయ్యప్పస్వామి ఆలయంలో దుర్గాదేవి



మాట్లాడుతున్న సీపీ శంఖబ్రత బాగ్చి

మహాలక్ష్మీ అలంకరణలో, బ్రహ్మోత్సవాల్లో భాగంగా వెంకటేశ్వరస్వామి నృసింహ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో ఈఓ బండారు ప్రసాద్ పర్యవేక్షణలో అమ్మవారికి, స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. 25వ వార్డు గణేశ్‌నగర్‌లో యంగ్ స్టార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదానం ఏర్పాటు చేశారు. వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ ప్రారంభించిన ఈ కార్యక్రమంలో బోర రమణ, సారిపిల్లి గంగరాజు, ఉద్దాడ కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

అబిద్‌నగర్‌లో...

అక్కయ్యపాలెం : గ్రేటర్ 44వ వార్డు అబిద్ నగర్‌లో దుర్గా వైష్ణవి మహిళా సమితి ఆధ్వర్యంలో దుర్గాదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అమ్మవారికి ఐదు రోజుల పాటు పూజలు నిర్వహించనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం మధ్యాహ్నం అన్నసమారాధన, సాయంత్రం ఊరేగింపు ఉంటాయని చెప్పారు.

కంచరపాలెంలో...

కంచరపాలెం : శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు సరస్వతీదేవిగా పూజలందుకున్నారు.గొల్లకంచరపాలెం, ఆర్పీపేట, తుమ్మడిపాలెం, ఐటీఐ జంక్షన్, దుర్గానగర్ ఆలయాల్లో పూజలు నిర్వహించారు. చిన్నారులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు.

మర్రిపాలెంలో..

మర్రిపాలెం : మర్రిపాలెంలోని రైల్వే క్యారీజ్, వేగన్ డిపార్ట్‌మెంట్, రిసీవింగ్ యార్డ్‌లో దుర్గాదేవి విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఎస్ఎస్ఈ కామేశ్వరరావు, సీనియర్ డీఎంఈ, ఎస్ఎస్ఈలు పూజలో పాల్గొన్నారు. శనివారం వరకు ఉత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

వైశాఖీ పార్కులో...

మురళీనగర్ ; మురళీనగర్ వైశాఖీ స్పోర్ట్స్ పార్కులో సోమవారం రాత్రి దసరా సంబరాల్లో భాగంగా 'దాండియా నైట్ ' కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీ శంఖబ్రత బాగ్చీ, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, ఉత్తర ఎమ్మెల్యే కుమార్తె దీపికా శ్యామల, బీజేపీ నాయకుడు సునీల్ అగర్వాల్ ముఖ్య అతిథులుగా హాజరై స్థానికులతో కలిసి దాండియా నృత్యాలు ఆడారు. 500 మందితో ఈ కార్యక్రమం వైభవంగా జరిగినట్టు వైశాఖీ స్పోర్ట్స్ పార్కు కమిటీ అధ్యక్షుడు ఎస్. వరప్రసాద్ తెలిపారు. అలాగే బృందావనం పార్కు వద్ద మహిళలు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మాధవధార లాసన్స్ దగ్గరి జ్ఞాన సరస్వతీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాది మంది చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు.



సీతంపేటలోని పార్వతీ ఈశ్వరాలయంలో సరస్వతీదేవిగా అలంకరణ



దాండియా ఆడుతున్న వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్, తదితరులు



మురళీనగర్‌లో బృందావనం పార్కు వద్ద బతుకమ్మ సంబరాలు

వ్యర్థాలకు అర్థం చెప్పిన వాల్తేరు రైల్వే

ఆకట్టుకుంటున్న నెమలి, మేకిన్ ఇండియా నమూనాలు



మేకిన్ ఇండియా నమూనా

విశాఖపట్నం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ భారత్ మిషన్, స్వచ్ఛతా హీ సేవా ప్రచార కార్యక్రమాలలో భాగంగా వాల్తేరు రైల్వే ఎలక్ట్రికల్ లోకోషెడ్ సిబ్బంది వ్యర్థ వస్తువులతో వినూత్న కళాత్మక నమూనాలు తీర్చిదిద్దారు. భారత జాతీయ పక్షి నెమలి నమూనాను స్క్రాప్ లోకో మోటివ్‌కు చెందిన వ్యర్థ వస్తువులను ఉపయోగించి కళాత్మకంగా రూపొందించారు. నెమలి నమూనాను తీర్చిదిద్దేందుకు ఎయిర్ కంప్రెసర్ వాల్వ్‌లు, వాషర్లు, బేరింగ్ బాల్స్, యాక్సిల్ స్ప్రింగ్ షిమ్‌ను ఉపయోగించారు. అలాగే శక్తి, ధైర్యం, విశ్వాసాన్ని సూచించే మోడల్ ఐకానిక్ 'మేక్ ఇన్ ఇండియా'ను తలపించే సింహం నమూనాను అద్భుతంగా రూపొందించారు. ఇందుకు ఎంఎస్ షీట్లు, నైలాన్ పినియన్లు, హెచ్‌వీ వాల్వ్‌లు, వోసీబీ ప్యానల్ వంటి లోకోమోటివ్ వ్యర్థ వస్తువులు ఉపయోగించారు. ఈ సందర్భంగా డీఆర్ఎం లలిత్ బొహ్రా మాట్లాడుతూ ఎలక్ట్రికల్ లోకోషెడ్ సిబ్బంది సృజనాత్మకత అద్భుతమని కొనియాడారు. భారత జాతీయ పక్షి నెమలి నమూనా, మోడల్ ఐకానిక్ 'మేక్ ఇన్ ఇండియా'ను తలపించే సింహం నమూనా రూపొందించడం వారి ప్రతిభకు నిదర్శనమని పేర్కొన్నారు. వ్యర్థ వస్తువులతో అద్భుతమైన కళాఖండాలను రూపొందించడం ద్వారా రైల్వే ప్రాంగణాలను అందంగా తీర్చిదిద్దడమే కాకుండా వనరుల పరిరక్షణపై బలమైన సందేశాన్ని చాటుతున్నాయన్నారు.



నెమల జంట నమూనా

'మనసు'కు పుదుచ్చేరి సీఎం ప్రశంసలు

డాబాగార్డెన్స్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): 'మనసు' లఘు చిత్రానికి అరుదైన గౌరవం లభించింది. నగరానికి చెందిన ఈ సినిమా హీరో సుదీప్‌సాయిలోని ప్రపంచ శాంతి ఆసక్తిని గుర్తించిన డా.సుందర్ మురుగన్ (సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ మాజీ సభ్యుడు) పుదుచ్చేరి సీఎం కార్యాలయానికి ఈ చిత్ర ముఖ్య అంశాలను తెలియజేశారు.దీంతో రచయిత పైడి శంకరరావు దర్శకత్వంలో హీరో సుదీప్ సాయి నటించిన ఈ చిత్రాన్ని సీఎం రంగస్వామి వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ చిత్రం భారతీయుల మధ్య ఐక్యత, ప్రేమ, శాంతి, మానవతా విలువలను ప్రతిబింబిస్తూ భవిష్యత్ తరాలకు మెరుగైన మార్గం చూపే సందేశం అవుతుందని కొనియాడారు. చిత్ర హీరో సుదీప్‌సాయి, రచయిత పైడి శంకరరావులను సత్కరించారు. ఈ చిత్రంలో నగరానికి చెందిన హీరోయిన్‌గా నిరోషా, ఫణిస్వామి, వై.అప్పారావు, కోరుకొండ రంగరావు,వేముల భాస్కరాచారి, పైడిరాజు,ఎంటీ రాజు, బేబీ సాత్విక నటించారు.



సుదీప్‌సాయిని సత్కరిస్తున్న పుదుచ్చేరి సీఎం ఎన్.రంగస్వామి

ఉనికిలో లేని చేతిపంపులు!

డాబాగార్డెన్స్, సెప్టెంబరు 23 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ పరిధి 31వ వార్డులో చేతిపంపులు ఉన్నాయో? లేదోనన్న సందేహం స్థానికులకు కలుగుతుంది. డాబాగార్డెన్స్, కృష్ణాగార్డెన్స్, ఇన్‌కంటాక్స్ రోడ్డు, లక్ష్మీ స్ట్రీట్ ప్రాంతాల్లోని చేతి పంపులు ఎక్కడ ఉన్నాయో వెతుక్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. నిత్యం ఈ ప్రాంతాల్లోని పాదచారులు, వృద్ధులు, పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటోంది. ఎత్తు ప్రాంతం కావడంతో కొందరు చేతి పంపుల ద్వారా నీటిని తాగేందుకు, మరికొంత మంది స్థానికులు తమ అవసరాలకు వెళ్లి నీరు పట్టుకుందామంటే అసలు సమస్య తలెత్తుతోంది. చేతిపంపు ఉండే ప్రాంతం శుభ్రంగా ఉంటేనే కానీ బిందెలతో నీళ్లు పట్టుకొని వెళ్లలేరు. అదే విధంగా దాహార్తి తీర్చుకోవాలనుకునే వారు బోరింగ్ వద్దకు వెళ్లి మోకాళ్ల వరకు కూర్చుంటేనే ఆ నీరు తాగేందుకు అవకాశం ఉంటుంది. కానీ ఆయా ప్రాంతాల్లోని పరిసరాలన్నీ అపరిశుభ్రంగా, కొన్ని ఏకంగా వెళ్లేందుకు అవకాశం లేకుండా ఉన్నాయి. సంబంధిత అధికారులు తక్షణమే పర్యవేక్షించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



టూటౌన్ పోలీస్‌స్టేషన్ గోడకు ఆనుకుని ఉన్న చేతిపంపు



లక్ష్మీస్ట్రీట్ మలుపులోని కాలువ మధ్యలో వృథాగా చేతిపంపు

పాత్రికేయులు ఆరోగ్యంపై దృష్టి సారించాలి : సీపీ

సీతంపేట, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : విధి నిర్వహణలో ఒత్తిడితో పని చేసే పాత్రికేయులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని విశాఖ నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబత్ర బాగ్చి పిలుపునిచ్చారు. ఇటీవల పాత్రికేయులు గుండెపోటుతో మరణిస్తున్న సంఘటనలు తనను తీవ్రంగా కలచి వేస్తోందని సీపీ అవేదన వ్యక్తం చేశారు. ద్వారకానగర్‌లో గల పౌరగ్రంథాలయంలో ఆదివారం నిర్వహించిన స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీ విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సీపీ చేతుల మీదుగా నూతన కార్యవర్గ సభ్యులకు గుర్తింపు కార్డులను అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు బండారు అశోక్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ జర్నలిజం అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ నాగనబోయిన నాగేశ్వరరావు, తదితరులు చేతుల మీదుగా సీపీ శంఖబ్రత బాగ్చికి సన్మానించారు.

రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్

సీతంపేట, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ద్వారకా పోలీసు స్టేషన్ పరిధిలో గల రౌడీ షీటర్‌లందరూ పండుగ పూట కుటుంబ సభ్యులతో ఉంటూ గడపాలని, పండుగల్లో మండపాల వద్దకు వెళ్లి గొడవలు చేస్తే వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవన్ని, చిన్న గొడవ చేసిన సహించేది లేదని స్టేషన్ సీఐ వెంకటరమణ రౌడీషీటర్లకు హెచ్చరికలు జారీ చేశారు. ఆదివారం స్టేషన్ పరిధిలో గల రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ ధర్మేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ

డాబాగార్డెన్స్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. ఇటీవల నిర్వహించిన మోడ్రన్ పెంటాథలాన్, బయాథలాన్ ఒలింపిక్ క్రీడల్లో నగరానికి చెందిన ఆర్. బైద్య సూర్య ప్రకాశ్ 5వ స్థానంలో నిలిచారు. ఈమేరకు సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో విద్యార్థిని సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నచ్చిన అంశాల్లో రాణించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సాహించాలని సూచించారు. డీఈఓ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ చిన్నారులు క్రీడలు, సృజన్మాతక అంశాల్లో పాల్గొనాలన్నారు. సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని చెప్పారు.

విశాఖ వేలీ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వరీ ప్రభాకర్ మాట్లాడుతూ చిన్నారుల్లో ఉన్న ప్రతిభాపాటలను గుర్తిస్తే ఉన్నతవంతులుగా ఎదుగతారని తెలిపారు.


సచివాలయాల్లో పత్రం తీసుకోలేని దుస్థితి

- ప్రింటర్లు మరమ్మతుకు గురవడంతో ధ్రువపత్రాలు ఇవ్వలేని పరిస్థితి
- మూడేళ్లుగా పట్టించుకోని నాథుడే లేడు
- ఇబ్బంది పడుతున్న సిబ్బంది, ప్రజలు

జ్ఞానాపురం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : జోన్-5 పరిధిలోని మొత్తం 120కి పైగా సచివాలయాలు ఉన్నాయి. కానీ అక్కడ ఏ సేవకు సంబందించిన ధ్రువపత్రం తీసుకొవాలన్నా వీలు కాదు. ఎందుకంటే.. గత మూడు సంవత్సరాలుగా సచివాలయాలకు అందించిన ప్రింటర్లు మొరాయించాయి. వాటికి మరమ్మతులు చేసే నాథుడు లేదు. సచివాలయాలు మానసపుత్రులు అని గొప్పలు చెప్పుకున్న గత ప్రభుత్వం కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. ఆ తర్వాత కూటమి ప్రభుత్వం మారినా ఎలాంటి మార్పులేదు. ఎడ్యుకేషన్ కార్యదర్శులు, మిగతా కార్యదర్శులు వారి సొంత సొమ్ముతో తాత్కాలిక మరమ్మతులు చేయించేవారు. కానీ మళ్లీ మొదటికి వచ్చేసరికి పూర్తిగా వదిలేశారు. ఈ పరిస్థితి ఒక్క జోన్-5లోనే కాకుండా జీవీఎంసీ పరిధిలోని చాలా ప్రాంతాల్లో ఉంది.

ఒక్క జోన్-5 పరిధిలోని కేవలం 10 శాతం మాత్రమే అందుబాటులో ఉన్నాయి. పోనీ కంప్యూటర్లు అయినా పని చేస్తాయా అంటే.. అదీ లేదు. ప్రజల నుంచి వచ్చే స్పందనలు, రెవెన్యూనుంచి వచ్చే ధ్రువపత్రాలు కాని, ఆస్తి పన్ను, నీటిపన్నుకు సంబంధించిన అన్ని దరఖాస్తులను వారి సొంత మొబైల్స్‌లో చేస్తున్నారు. దీంతో సమయం వృథా అవతోందని వారు వాపోతున్నారు.

సంక్షేమ పథకాల కోసం సచివాలయం ద్వారా తీసుకునే కుల, ఆదాయ వంటి ధ్రువపత్రాలు ప్రింటర్లు పని చేయకపోవడంతో చేసేది లేక దరఖాస్తుదారలు బయట నెట్‌సెంటర్ల వద్ద వ్యయప్రయాసలు పడి ప్రింట్ తీసుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ఇప్పటికైనా సచివాలయాల్లో ప్రింటర్లు, కంప్యూటర్లు అందుబాటులో ఉండే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



మరమ్మతులకు గురైన కంప్యూటర్, ప్రింటర్



సచివాలయంలో పని చేయని ప్రింటర్

నేటి నుంచి సాయిధ్యాన మందిరం వార్షికోత్సవం



ఆలయంలో కొలువైన సాయిబాబా



రైల్వే న్యూ కాలనీలోని సాయి ధ్యానమందిరం

అక్కయ్యపాలెం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : రైల్వే ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న సాయిబాబా ధ్యానమందిరం వార్షికోత్సవం మంగళవారం నుంచి అక్టోబరు 2వ తేదీ వరకూ నిర్వహించనున్నట్టు ఆల య వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు తెలిపారు. మంగళవారం ఉదయం విఘ్నేశ్వర పూజ, స్వామివారికి పంచామృతాభిషేకం, భక్తుల స్వహస్తాలతో నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి, శారదామాత అమ్మవారికి పంచామృతాభిషేకం, జలాభిషేకం చేపట్టనున్నట్టు చెప్పారు. 1వ తేదీన భక్తుల స్వహస్తాలతో స్వామివారికి విశేష అభిషేకాలు ఉదయం 8 గంటల నుంచి భక్తుల స్వహస్తాలతో కుంజర మహా గణపతి స్వామి వారికి, కూర్మనాథ స్వామివారికి పూజ, అర్చన జరుగుతుందన్నారు. 2వ తేదీన విజయదశమి వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఉదయం 6 నుంచి విఘ్నేశ్వర పూజ, పంచామృతాభిషేకం, రుద్రాక్షల పూజ జరుగుతుందని తెలిపారు. బాబా 107వ మహా సమాధి (పుణ్యతిథి) సందర్భంగా మధ్యాహ్నం 2-30 గంటలకు బాబాకు దీపారాధన నిర్వహించనున్నట్టు చెప్పారు.

మహిళలు ఆరోగ్యంపై అశ్రద్ధ చేయవద్దు : బీజేపీ నేత దీపికాశ్యామల

మురళీనగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : మహిళలలు పని ఒత్తిడితోనో, కుటుంబ బాధ్యతల్లో సమయం లేకనో తమ ఆరోగ్యంపై అశ్రద్ధ చేయకూడదని బీజేపీ ఉత్తర నియోజకవర్గ ఇంన్‌చార్జి దీపికాశ్యామల పేర్కొన్నారు. జీవీఎంసీ 50వ వార్డు మురళీనగర్ ప్రైమరీ హెల్త్ సెంటరులో డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు పర్యవేక్షణలో సోమవారం జరిగిన స్వస్థనారీ సశక్తి కుటుంబ అభియాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఉచితంగా అందించే వైద్య సేవల్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సునీల్ అగర్వాల్, టీడీపీ 50 వార్డు అధ్యక్షుడు ఎస్.వరప్రసాద్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం



పోషణ్ మహా కార్యక్రమంలో పాల్గొన్న శ్యామలాదీపిక, అంగన్‌వాడీ సిబ్బంది

కంచరపాలెం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్వర్యంలో నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సంపూర్ణ పోషకాహారం పంపిణీ చేయబడుతుందని బీజేపీ నాయకురాలు శ్యామలాదీపిక పేర్కొన్నారు. జీవీఎంసీ 47వ వార్డులోని కప్పరాడలో అంగన్‌వాడీలు, అర్బన్ హెల్త్ సెంటర్ సంయుక్తంగా సోమవారం నిర్వహించిన పోషణ్ మహాన్ కార్యక్రమంలో శ్యామలా దీపిక, సునీల్ అగర్వాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారం వల్ల కలిగే ప్రయోజనాలును వివరించారు. హెల్త్ సెంటర్స్ ద్వారా అందిస్తున్న ఉచిత వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ వివరాలను స్థానికులకు వివరించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ జ్యోతి, డాక్టర్ దివ్యగౌతమి. అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ డిపోలకు అరకొరగా బియ్యం

... 5వ పేజీ తరువాయి

తేదీన మర్రిపాలెం, వడ్లపూడి, భీమిలి, ఆనందపురం, పద్మనాభంలలో గల స్టేజ్-2 గోదాముల నుంచి డిపోలకు సరఫరా మొదలెడతారు. నెలాఖరుకు దాదాపు పూర్తిచేస్తారు. జిల్లాలో ఎఫ్‌సీఐ గోదాములతో పాటు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి మిల్లర్లు ఈ గోదాములకు బియ్యం పంపుతారు. అయితే రెండు నెలల క్రితం బియ్యం సరఫరా ప్రక్రియకు సంబంధించి ఆన్‌లైన్ విధానంలో మార్పులు చేశారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు, విశాఖలో ఎఫ్‌సీఐ గోదాముల నుంచి బియ్యం సరఫరా కావాలంటే తొలుత ఆ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తేనే బిల్లు జనరేట్ అవుతుంది. అయితే కొత్తగా అమలుచేసిన ఆన్‌లైన్ విధానం మొరాయించడంతో గత నెల బియ్యం సరఫరాలో ప్రతిష్టంభన నెలకొంది. గోదాముల నుంచి డిపోలకు సకాలంలో బియ్యం సరఫరా కానందున సెప్టెంబరు నెలలో కార్డుదారులకు సరకులు అందించడంలో జాప్యం జరిగింది. దీంతో డీలర్లు, కార్డుదారుల మధ్య కొన్నిచోట్ల వివాదాలు వచ్చాయి. ఆన్‌లైన్ ఇబ్బందులను పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు నివేదించారు. అయినా ఈ నెల కూడా సమస్య పరిష్కారం కాలేదు.

నగరంలో 225 డిపోలకు మర్రిపాలెం గోదాము నుంచి ప్రతినెలా 2,700 టన్నుల బియ్యం సరఫరా కావాల్సి ఉండగా, గత నెలలో ఉన్న స్టాకుతోపాటు ఇంతవరకు 1,300 టన్నులు మాత్రమే పంపిణీ జరిగింది. మరో 24 గంటలు మాత్రమే సమయం ఉంది. ఆన్‌లైన్ సమస్య పరిష్కరిస్తే తప్ప డిపోలకు బియ్యం సరఫరాలో ఇబ్బందులు తొలగవని డీలర్లు వాపోతున్నారు. ఇదిలావుండగా నగరంలో సుమారు 30 రేషన్ డిపోలను పలు కారణాల వల్ల సమీపంలో డిపోలకు అటాచ్ చేశారు. ఈ షాపులకు ఇంతవరకూ సరకులు సరఫరా జరగలేదు. సరకులు సరఫరా చేసేందుకు ఆన్‌లైన్ పోర్టల్‌లో ఆయా షాపుల నంబర్లు కనిపించాలి. కానీ ఆయా షాపుల నంబర్లు కనిపించకపోవడంతో గోదాముల నుంచి సరకు కేటాయింపు జరగలేదని డీలర్లు చెబుతున్నారు.



విద్యార్థినుల నృత్య ప్రదర్శన

విజ్ఞాన్‌లో దసరా సంబరాలు

అగనంపూడి, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): దువ్వాడ విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ జె.సుధాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులకు క్రికెట్, కబడ్డీ, టాగ్ ఆఫ్ వార్, ఐడిల్ మేకింగ్, రంగోళి వంటి పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రెక్టార్ వి.మధుసూదన రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సిమెంట్ కంపెనీ ఏర్పాటు చేయవద్దంటూ వినతి

పెదగంట్యాడ, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): పెదగంట్యాడలో సుమారు 200 ఎకరాలో ఏర్పాటు చేయనున్న సిమెంట్ ఫ్యాక్టరీకి అనుమతులు రద్దు చేయాలని కోరుతూ స్థానికులతో కలిసి 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే గంగవరం పోర్టు కాలుష్యం, డంపింగ్‌యార్డుతో వచ్చే దుర్గంధంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం 260 మందికి ఉపాధి కల్పించడానికి లక్షల మంది ప్రాణాలను పణంగా పెట్టడం సమంజసం కాదని విజ్ఞప్తి చేశారు.

గుండె వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: 'పల్లా'

అక్కిరెడ్డిపాలెం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): గుండె వ్యాధుల పట్ల పెద్దలతో పాటు పిల్లలు అవగాహన కలిగివుండడంతో పాటు తగిన జాగ్రత్తలను పాటించాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకుని కిమ్స్ ఐకాన్ ఆస్పత్రి (కడల్స్ విభాగం) ఆధ్వర్యంలో షీలానగర్‌లోని సిగ్నేచర్ హోటల్‌లో సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గుండె సమస్యలతో వచ్చిన 150 మంది చిన్నారులకు కిమ్స్ ఐకాన్ వైద్యులు చికిత్సలు చేసి ఆరోగ్యవంతులుగా చేయడం అభినందనీయమన్నారు. మేయర్ పీలా శ్రీనివాసరావు, ఆస్పత్రి ఎండీ డాక్టర్ పి.సతీశ్ కుమార్, వైద్యులు సాయి బలరాంకృష్ణ, శాంతిప్రియ, నిఖిల్, సంతోశ్‌కుమార్, గురుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ పోస్టర్ ఆవిష్కరణ

పెదగంట్యాడ, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): యువతను సేవా దృక్పథం వైపు నడిపించేందుకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) పని చేస్తుందని సంస్థ పెదగంట్యాడ శాఖ పరిశీలకుడు వీవీఎల్ శ్రీనివాసరావు అన్నారు. నెల్లిముక్కు సామాజిక భవన ఆవరణలో సోమవారం ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల పోస్టరును ఆవిష్కరించారు. ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు గొందేశి ఎరుకునాయుడు, వై.అప్పలనాయుడు, జి.గురప్పరెడ్డి, పి.కొండలరావు, కె.రమణ, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **ఓజీ** : మెలోడి, శారదా, జగదాంబ, రమాదేవి, సంగం, శరత్, లీలామహల్, శ్రీరామ, కిన్నెర, కామేశ్వరి, గోకుల్, వెంకటేశ్వర-1,2, శ్రీకన్య-2, శ్రీకన్య హెవెన్-3, మోహిని, మినీ మోహిని (గాజువాక), శ్రీకాంతి, ఊర్వశి (కంచరపాలెం), సుకన్య, మౌర్య (గోపాలపట్నం), ఎస్.వి.సి.లిఖిత (శ్రీహరిపురం)
- **మిరాయి**: లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), నటరాజ్-1(పెందుర్తి), కన్య (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **కిష్కిందపురి** : శ్రీరామా, నరసింహ (గోపాలపట్నం), (గాజువాక),
- **ఘాటీ** : గోకుల్, ముక్తాస్, (గాజువాక)
- **మహావతార్ నరసింహ** : లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 25, వంకాయలు (తెలుపు) 38, వంకాయలు (నలుపు) 26, బెండకాయలు 24, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 40, బీరకాయలు 32, ఆనపకాయ 22, కాలీఫ్లవర్ 32, క్యాబేజి 18, క్యారెట్ 46, దొండకాయలు 36, బంగాళ దుంపలు 19, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 70, బరబాటి 34, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 60, బద్దచిక్కుడు 50, దోస కాయలు 20, వెల్లుల్లి (పెద్దవి) 65, కొబ్బరికాయ (పెద్దది) 40, బీన్స్ (పెన్సిల్) 60, కీరదోస 32, కాప్సికమ్ 58, పొట్లకాయ (పెద్దది) 24, చేమదుంపలు 34, చిలగడదుంపలు 36, కంద 44, దేముడు చిక్కుడు 60, గోరు చిక్కుడు 30, కూర పెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 200, కొండఉసిరి 80, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 5, పాలకూర (కట్ట) 5, తోటకూర (కట్ట) 5, మామిడికాయలు 70, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 80, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 70.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	520
విజయనగరం	524
శ్రీకాకుళం	524

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	115
లైవ్ ధర	130
విత్ స్కిన్	240
స్కిన్‌లెస్	250



అక్కిరెడ్డిపాలెం దుర్గాకాలనీలో సరస్వతీదేవిగా పూజలందుకున్న దుర్గాదేవి



87వ వార్డు లక్ష్మీపురంలో సామూహిక సరస్వతీదేవి పూజల్లో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు



అగనంపూడి పోస్టాఫీసు వద్ద సరస్వతీదేవి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గమాంబ

సరస్వతీ నమస్తుభ్యం..

శరన్నవరాత్రి ఉత్సావాల్లో భాగంగా శారదామాతగా దర్శనమిచ్చిన దుర్గమ్మ

కూర్మన్నపాలెం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు ప్రాంతాల్లో అమ్మవారు సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా 87వ వార్డు పరిధి లక్ష్మీపురంలో శ్రీదుర్గాలమ్మ, శ్రీనూకాలమ్మ, శ్రీపోలిపిల్లమ్మ అమ్మవార్ల ఆలయంలో సామూహిక సరస్వతీదేవి పూజలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. 86వ వార్డు మాతృశ్రీనగర్‌లోని శ్రీకాశీఅన్నపూర్ణాదేవి ఆలయంలో ధర్మకర్త దామా సుబ్బారావు,దమయంతి ఆధ్వర్యంలో సామూహిక సరస్వతీదేవి వ్రతాలు జరిపారు. అర్చకులు వ్యాఘ్రేశ్వరరావు శర్మ పర్యవేక్షణలో లలితాసహస్రనామ పారాయణం, సామూహిక కుంకుమ పూజలు చేశారు. 87వ వార్డు కణితి గవర వీధిలో గల శ్రీకనకదుర్గమ్మను సరస్వతీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా 70వ వార్డు డ్రైవర్స్ కాలనీలోని కనకదుర్గమ్మను, ఎల్వీ నగర్‌లోని శ్రీకనకదుర్గమ్మ ఆలయంలోని అమ్మవారిని శారదా మాతగా అలంకరించి పూజలు జరిపారు.

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్ ప్లాంట్ టౌన్‌షిప్‌లోని త్రిశక్తి ఆలయంలోని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అర్చనుఉ చేశారు. మహాదుర్గ అమ్మవారిని శ్రీమహా సరస్వతిగా, శ్రీమహాలక్ష్మిని శ్రీధాన్యలక్ష్మిగా, మహాసరస్వతిని కౌమారదేవిగా అలంకరించగా, పరిసర ప్రాంతాల భక్తులు దర్శించుకున్నారు.

అగనంపూడి: ఇక్కడి పోస్టాఫీసు వద్ద గల దుర్గమాంబ ఆలయంలోని అమ్మవారు సరస్వతీదేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారిని పెన్నులు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించగా, పరిసర ప్రాంతాలకు చెందిన భకుల అధిక సంఖ్యలో విచ్చేసి దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్న సమారాధన చేపట్టారు. ఆలయ కమిటీ చైర్మన్ చిత్తా గణేశ్, స్థానిక నాయకులు కరణం సత్యారావు, చిత్తా కనకరాజు, రామారావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే పెదమడక కొండపై గల దుర్గాదేవి దుర్గదేవిని శారదామాతా అలంకరించి పూజలు జరిపారు.

అక్కిరెడ్డిపాలెం: ఇక్కడి దుర్గా కాలనీలో గల దుర్గాదేవి ఆలయంలోని అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించి వేదపండితులు పూజలు జరిపారు. చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం ధర్మకర్త కాండ్రేగుల జగ్గారావు, సత్యవతి దంపతుల ఆధ్వర్యంలో అన్న సమారాధనను చేపట్టారు.

వాసీవాలో నవదుర్గ త్రిరాత్రి పూజలు

ఆటోనగర్: విశాఖ ఆటోనగర్ స్మాల్ సెక్టార్ ఇండస్ట్రియలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (వాసీవా) ఆధ్వర్యంలో శ్రీనవదుర్గ త్రిరాత్రి ఉత్సవాలకు సోమవారం శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్ష దారణ, నవదుర్గ మండపార్చన, సూర్య నమస్కారాలు, లలితసహస్రనామ పూజ, వేద స్వస్తి వంటి పూజాది కార్యక్రమాలను చేపట్టారు. తొలి పూజలో సర్వసిద్ధి సత్యబాబు, ప్రమీల, బి.నాగిరెడ్డి, భాగ్యలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. అనంతరం అన్న సమారాధన చేపట్టారు. కార్యక్రమంలో వాసీవా అధ్యక్షుడు సజ్జా పాండురంగప్రసాద్, ఉపాధ్యక్షుడు రామ్‌ప్రసాద్, కోశాధికారి పరుచూరి ప్రభాకర్, ఐలా మాజీ చైర్మన్లు యార్లగడ్డ సాంబశివరావు, ఎన్.శేషగిరిరావు, ఏకె బాలాజీ, పారిశ్రామికవేత్తలు లంకా బాపిరాజు, కృష్ణప్రసాద్, చీకటి సత్యనారాయణ, పి.పద్మావతి, కొల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



వాసీవాలో జరిగిన నవదుర్గ పూజల్లో పాల్గొన్న పారిశ్రామికవేత్తలు

ఈవోఐలను తక్షణమే రద్దు చేయాలి

ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకుల డిమాండ్

ఉక్కుటౌన్‌షిప్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): స్టీల్ ప్లాంటులోని కీలక విభాగాలను ప్రైవేటీకరించేందుకు ఉక్కు యాజమాన్యం చేస్తున్న కుట్రను తిప్పికొడతామని, ఈవోఐలను రద్దు చేయాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ప్లాంట్ అడ్మిన్ భవనం మార్గంలో సోమవారం ఈవోఐలకు వ్యతిరేకంగా ధర్నా చేపట్టారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్రం అనుమతితోనే ఉక్కు యాజమాన్యం కీలక విభాగాల్లో ఈవోఐ ప్రకటించిందని ఆరోపించారు. గొప్ప ప్యాకేజీ ప్రకటించామని చెబుతున్న ప్రభుత్వ పెద్దలు దీనివల్ల కార్మిక వర్గానికి జరిగిన లాభం శూన్యమన్న విషయాన్ని గ్రహించాలన్నారు. ప్లాంటులో వీఆర్ఎస్ ద్వారా వందల మంది ఉద్యోగులను బయటకు పంపేశారని, అలాగే కాంట్రాక్టు కార్మికులను తొలగిస్తున్నారన్నారు. ఇప్పుడు కీలక విభాగాలను ప్రైవేటీకరించేందుకు ఈవోఐల ద్వారా ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్టీల్ ప్లాంటును ఎలాగైనా నాశనం చేద్దామన్న కుట్ర జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, కేఎస్ఎన్ రావు, యు.రామస్వామి, జె.అయోధ్యరామ్, పీవీ రమణమూర్తి, శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు, తదితరులు

చదువుల తల్లి అలంకరణలో లోకమాత



పెందుర్తిలోని సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు



వేపగుంటలో సరస్వతి దేవిగా జగన్మాత



పెన్నుల అలంకరణలో



గోపాలపట్నంలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

పెందుర్తి, సెప్టెంబరు 29(ఆంధ్రజ్యోతి): చినముషిడివాడ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి పర్యవేక్షణలో ఉత్తర పీఠాధిపతి స్వాత్మానందేంద్ర ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం మూల నక్షత్రాన్ని పురస్కరించుకుని పీఠం అధిష్టాన దేవత శారదా స్వరూప రాజశ్యామల మాతను సరస్వతి దేవిగా అలంకరించారు. అమ్మవారికి పీఠాధిపతి స్వరూపానందేంద్ర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సన్నిధిలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు చేయించారు. ఉత్తరాంధ్ర శబరిమలై అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న దుర్గాదేవి ఆలయంలో దుర్గమ్మను సరస్వతి దేవిగా అలంకరించారు. చినముషిడివాడ అలివేలు మంగాదేవి ఆలయంలో అమ్మవారిని విద్యాలక్ష్మిగా అలంకరించారు. వెంకటాద్రి శిఖరం దిగువున ఉన్న మహాకామేశ్వరీ ఆలయంలో దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని సరస్వతి దేవిగా అలంకరించారు. ఆలయంలో మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఎస్ఆర్‌పురంలో గల కనకదుర్గ ఆలయంలో అమ్మవారిని సరస్వతి దేవిగా అలంకరణ చేశారు. పెందుర్తి సాధూమఠం సమీపంలో దివంగత పీఠాధిపతి యద్దనపూడి అయ్యన్నపంతులు నెలకొల్పిన మహాకామేశ్వరీ పీఠంలో దసరా నవరాత్రుల్లో భాగంగా అమ్మవారిని సరస్వతి అలంకరణ చేశారు.

పలు ప్రాంతాల్లో ప్రత్యేకపూజలు

గోపాలపట్నం, (ఆంధ్రజ్యోతి): దసరా ఉత్సవాల్లో భాగంగా నాగేంద్రకాలనీ, చంద్రనగర్, పాతగోపాలపట్నం, వెంకటాపురం, కొత్తపాలెం ప్రాంతాల్లో అమ్మవారిని సోమవారం సరస్వతి తల్లిగా అలంకరించారు. ఈ సందర్భంగా ఉత్సవ మండపాల దగ్గర జరుగుతున్న పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. స్థానిక కొత్తపాలెం గ్రామంలోని ఫైవ్‌స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 25 అడుగుల దుర్గాదేవి ప్రతిమ వద్ద అధిక భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా శరన్నవరాత్రి వేడుకలు

వేపగుంట, ఎన్.ఎ.డి.జంక్షన్, (ఆంధ్రజ్యోతి): దసరా ఉత్సవాల్లో భాగంగా నాయుడుతోట కృష్ణానగర్ దుర్గా మల్లేశ్వరాలయంలో దుర్గమ్మను సరస్వతి దేవిగా అలంకరించారు. సోమవారు ఉదయం నిర్వహించిన సామూహిక కుంకుమ పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రవినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీబాలా త్రిపురేశ్వరి పీఠం ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ విద్యాఉపాశకులు దివాకరుణ శ్రీరామచంద్ర శేఖర్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వేపగుంట అప్పన్నపాలెం శ్రీ భూలోకమాంబ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి చేపట్టిన సరస్వతీ దేవి అలంకరణ అందరిని ఆకట్టుకుంది. భరత్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గా మండపంలో అర్చకుడు ఫణిశర్మ ఆధ్వర్యంలో వైభవంగా మహాచండీహోయం నిర్వహించారు.

జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజుపాలెం శ్రీ పైడిమాంబ అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు చేశారు. అలాగే దుర్గాలమ్మ, బంగారమ్మ ఆలయంలో కూడా సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం 500 మంది భవానీలకు అన్నదానం చేశారు. బాజీజంక్షన్ దగ్గర తోటపోలమ్మ అమ్మవారి ఆలయంలో రామమూర్తి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎనిమిదవ రోజు అమ్మవారిని పెన్నులు, పెన్సిళ్లు, వీణతో అలంకరణ చేశారు. లక్ష్మీనగర్ ఎఫ్ బ్లాక్ దుర్గాలమ్మ ఆలయంలో రోజూ ఉదయం సాయంత్రం కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఘనంగా అన్నసమారాధన

మల్కాపురం, (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 60వ వార్డు శ్రీహరిపురం ఎంబీజీ ఉడా కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా సోమవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డు కార్పొరేటర్ పీవీ సురేశ్ ముఖ్య అతిథిగా హాజరైయారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు. అలాగే మల్కాపురం ఎస్సీ కాలనీలో స్థానిక యువకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

దుర్గగుడి ప్రాంగణంలో స్టీల్ కార్మికుల నిరసన

- తొలగించిన కాంట్రాక్టు కార్మికులను విధులలోకి తీసుకోవాలని డిమాండ్
- ఘటనపై ఆరాతీస్తున్న పోలీసులు
- ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన

విజయవాడ (ఇంద్రకీలాద్రి), సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో తొలగించిన కాంట్రాక్టు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా మహోత్సవాలలో దుర్గమ్మను దర్శించుకోవడానికి వచ్చిన కొందరు ఐక్యకార్యాచరణ సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగుచూసింది. తమ డిమాండ్‌లకు సంబంధించిన నినాదంతో జిరాక్స్ తీసిన కాపీలను ఆలయ ప్రాంగణంలో ప్రదర్శించారు. వందల మంది పోలీసులు ఆలయం దగ్గర బందోబస్తు నిర్వహిస్తున్నప్పటికీ, కార్మికులు వాటిని ప్రదర్శించగలిగారు. తమ డిమాండ్లతో ఉన్న కాగితాలను చూపిస్తున్న ప్రదేశంలో పదుల సంఖ్యలో పోలీసులు ఉన్నారు. పోలీసుల కళ్ళు గప్పి ఐక్యకార్యాచరణ సంఘం నాయకులు ఏ విధంగా వ్యవహరించారన్న దానిపై పోలీసు ఉన్నతాధికారులు, నిఘా వర్గాలు ఆరా తీస్తున్నారు. విశాఖ ఉక్కు నిర్వాసిత కాంట్రాక్టు లేబర్ యూనియన్, విశాఖ ఉక్కు నిర్వాసిత ఐక్య సంఘం రెండింటి పేరును జిరాక్స్ కాపీలపై రాశారు. ఎంతమంది వచ్చారన్నది స్పష్టంగా తెలియనప్పటికీ వీఐపీ స్కానింగ్ పాయింట్ దగ్గర సుమారు పది మంది వరకు కాగితాలు పట్టుకుని భక్తుల మధ్యలో కలిసిపోయారని తెలుస్తోంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. స్టీల్ ప్లాంట్‌లో గత ఏడాది సెప్టెంబరు నెలలో ఉద్యోగులను తొలగించే ప్రక్రియ చేపట్టింది. అస్తవ్యస్త విధానాల పోకడపై అక్కడ కార్మిక సంఘాలు నిరవధిక ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈక్రమంలోనే ముఖ్యంగా ఉత్తరాది జిల్లాల వారికి అత్యంత ఇష్టదేవతగా ఉన్న కనకదుర్గమ్మను కూడా వారు తమ ఉద్యోగాలు తిరిగి వచ్చేలా చేయాలని ప్రార్థించినట్టు తెలుస్తోంది.



నిరసన తెలుపుతున్న కార్మికుడు



ర్యాలీలో పాల్గొన్న నాయకులు, వ్యాపారులు

జీఎస్టీ తగ్గింపుపై అవగాహన ర్యాలీ

గాజువాక, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): గాజువాక వర్తక సంఘం ఆధ్వర్యంలో ఇక్కడి మార్కెట్‌లో సోమవారం జీఎస్టీ తగ్గింపుపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై ఏఎస్‌వో కృష్ణ మాట్లాడుతూ జీఎస్టీలో పలు మార్పులు వచ్చాయని, వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిబంధనల ప్రకారం జీఎస్టీని తగ్గించి వ్యాపారులు అమ్మకాలను సాగించాలన్నారు. జీఎస్టీ తగ్గింపు బోర్డులను షాపుల ముందు ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ 66వ వార్డు అధ్యక్షుడు గోమాడ వాసు, స్థానిక నాయకులు, వ్యాపారులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు



బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలు, యువతులు

కూర్మన్నపాలెం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 86వ వార్డు పరిధి వుడా ఫేజ్-6 గ్రీన్ ల్యాండ్ కాలనీలో సోమవారం రాత్రి బతుకమ్మ సంబరాలను కాలనీ గౌరవాధ్యక్షుడు అమిరెడ్డి మురళీధరరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు, చిన్నారులు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా మురళీధరరెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ అంటే పూల పండుగ అని, ప్రకృతిలో సహజసిద్ధంగా లభించే ఔషధ గుణాలు ఉన్న పువ్వులను సేకరించి భక్తిశ్రద్ధలతో పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ పూజలు చేయడమే బతుకమ్మ ప్రత్యేకత అని పేర్కొన్నారు. అతిథి దామా సుబ్బారావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను చాటిచెప్పేలా బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు మల్లికార్జున్, కుమార్, బాలాజీ, గణేశ్, తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి భరోసా 'స్వస్థ్ నారీ సశక్త్'

గాజువాక, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మహిళల ఆరోగ్యానికి భరోసా స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. కణితి రోడ్డులోని యూపీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ప్రజలకు ఉచితంగా ఆరోగ్య సేవలను అందిచాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆరోగ్యం విషయంలో అందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, నాయకులు ఎండీ రఫీ, ఒమ్మి రంగనాయకులు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న పల్లా శ్రీనివాసరావు

పొర్లుపాలెం భూములను పరిశీలించిన తహశీల్దార్



పొర్లుపాలెం భూములను పరిశీలిస్తున్న తహశీల్దార్ వెంకట అప్పారావు

పెందుర్తిరూరల్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): సింహాచలం రైల్వే స్టేషన్ నుంచి కొత్తవలస వరకు చేపట్టనున్న అదనపు రైలు ట్రాక్ నిర్మాణం కోసం సేకరించడానికి ఎంపిక చేసిన పొర్లుపాలెం భూములను పెందుర్తి తహశీల్దార్ వెంకట అప్పారావు సిబ్బందితో కలసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పొర్లుపాలెంతో పాటు చింతలఅగ్రహారం, చీమలాపల్లి ప్రాంతాలకు చెందిన రైతులు ఎంత భూమి నష్టపోతున్నారనే అంశంపై ఆరా తీశారు. అనంతరం రైతులతో మాట్లాడారు. నష్టపరిహారం చెల్లించే విషయంలో ప్రభుత్వ తమ పట్ల సానుకూలంగా వ్యవహరించాలని రైతులు కోరారు.

గడువులోగా వంతెన నిర్మాణాన్ని పూర్తిచేయండి

- వీఎంఆర్‌డీఏ కమిషనర్ విశ్వనాథన్



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న వీఎంఆర్‌డీఏ కమిషనర్ విశ్వనాథన్

ఎన్.ఎ.డి.జంక్షన్ సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఎన్ఏడీ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను గడువుతేదీలోగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు ఇంజనీర్లకుఉ వీఎంఆర్‌డీఏ కమిషనర్ కేఎస్. విశ్వనాథన్ సూచించారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి విశ్వనాథన్ సోమవారం సందర్శించి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత విషయంలో రాజీపడొద్దని, రైల్వే అధికారులతో సమన్వయం చేసుకుని అన్నుకున్న సమయానికి పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లుకు ఆదేశించారు. నగరంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య పెరుగుతోందని, అదేవిధంగా ప్రముఖుల రాకపోకలకు ఈ నిర్మాణం వల్ల కొంత అసౌకర్యం కలుగుతోందని, పనుల్లో వేగం పెంచి బ్రిడ్జిను పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ వినయ్‌కుమార్, సహాయక ఇంజనీర్ మధుసూదన్‌రావు, విశ్వనాథం, కాంట్రాక్టర్ ప్రతినిధి కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

గోపాలపట్నం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): రైతుబజారుకు సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రికి రాకపోకలు సాగించే వాహనాలకు ఇబ్బంది కలగకుండా దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని గోపాలపట్నం ట్రాఫిక్ సీఐ సురేశ్, ఎస్ఐ సూరిబాబు వర్తకులకు సూచించారు. గోపాలపట్నం రైతు బజార్ ప్రాంగణంలో ఇష్టానుసారంగా దుకాణాలు ఏర్పాటుతో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను నియంత్రించడాకి సోమవారం ట్రాఫిక్ పోలీసులు రైతు బజార్‌లో పర్యటించారు. వాహనాలను ఓ క్రమంలో పార్కింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. రైతు బజారు రోడ్డులో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించే విధంగా వాహనాలు పార్కింగ్ చేసినా, దుకాణాలు ఏర్పాటు చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు.



సూచనలిస్తున్న ట్రాఫిక్ సీఐ సురేశ్

జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలపై అవగాహన కల్పించండి

- నోడల్ అధికారులు, ఎంపీడీవోలు క్షేత్రస్థాయి పరిస్థితిని పర్యవేక్షించాలి
- జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశం



కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా ప్రజలకు చేకూరుతున్న లబ్ధి, ఇతర ప్రయోజనాలపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్, పీఎం సూర్యఘర్, పీ4 మ్యాపింగ్, మార్గదర్శుల రిజిస్ట్రేషన్ స్టేటస్, వాహనమిత్ర రిజిస్ట్రేషన్, రైస్ కార్డుల పంపిణీ, తల్లికి వందనం, వర్క్‌ఫ్రం హోమ్, డ్యాష్ బోర్డు నిర్వహణ, గ్రామ వార్డు, సచివాలయ సిబ్బంది హాజరు తదితర అంశాలపై సోమవారం సాయంత్రం కలెక్టర్ వెబెక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల సిబ్బందిని చాంపియన్లుగా గుర్తించామని, వారంతా ప్రజలకు సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కలిగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక ప్రచారం చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డీఆర్‌డీఏ, పట్టణాల్లో యూసీడీలోని మహిళల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. గతానికి, ఇప్పటికీ ధరలు ఎలా మారాయి? అనే విషయాన్ని విడమర్చి చెప్పాలన్నారు. సచివాలయాల పరిధిలో ఐదురోజులు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించాలని, క్షేత్రస్థాయికి వెళ్లినప్పుడు ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. నాలుగు వారాలకు తగిన విధంగా షెడ్యూల్ రూపొందించి అందించాలని కో-ఆర్డినేటర్‌ను ఆదేశించారు. సెలవులను మినహాయించి మిగిలిన రోజుల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రచార సామగ్రి పంపాలని సంబంధిత అధికారులకు వెల్లడించారు. నోడల్ అధికారులు, ఎంపీడీవోలు పరిస్థితిని పర్యవేక్షించాలన్నారు. ఒకటో తేదీన పింఛన్ల పంపిణీకి వెళ్లినప్పుడు సచివాలయ సిబ్బంది జీఎస్టీపై ప్రజలకు అవగాహన కలిగించాలని కలెక్టర్ ఆదేశించారు. కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ శేఖర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు చేపట్టిన చర్యలను కలెక్టర్‌కు వివరించారు. డ్యాష్ బోర్డు సమాచారానికి అనుగుణంగా చర్యలు చేపడుతున్నామని, నోడల్ అధికారులు క్షేత్రస్థాయి పరిస్థితిని సమీక్షిస్తున్నారన్నారు.

సచివాలయాల్లో సేవలు విస్తృతం చేయాలి..

పీ4లో భాగంగా మార్గదర్శులను బంగారు కుటుంబాలకు అనుసంధానం చేసి కార్యాచరణ మొదలు పెట్టాలని కలెక్టర్ సూచించారు. తల్లికి వందనంలో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలన్నారు. వర్క్‌ఫ్రం హోమ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆధార్ సీడింగ్, ఈకేవైసీ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సచివాలయ సిబ్బంది పనితీరు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని జడ్పీసీఈఓలను, ఎంపీడీవోలను ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సమయ పాలన పాటించని సిబ్బందికి నోటీసులు ఇవ్వాలన్నారు. 79 మోడల్ పంచాయతీల్లో కమ్యూనిటీ వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, 165 పశువుల షెడ్ల నిర్మాణాలు వేగవంతం చేయలన్నారు. డెంగీ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా తాగునీటిని శుద్ధి చేయాలని, ట్యాంకులను, పైప్‌లైన్లను శుభ్రం చేయాలని ఆదేశించారు.

విద్యుత్ బిల్లుల చెల్లింపునకు నేడు అవకాశం

విశాఖపట్నం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఏపీఈపీడీసీఎల్ విశాఖపట్నం ఆపరేషన్ సర్కిల్ పరిధిలోని అన్ని కలెక్షన్ కౌంటర్లు మంగళవారం పనిచేస్తాయని సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ జి.శ్యాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు వినియోగదారులు తమ బిల్లులను మంగళవారం కూడా విద్యుత్తు రెవెన్యూ కార్యాలయాల్లోను, ఉపకార్యాలయాల్లోను, రాజీవ్ ఈపీడీసీఎల్ కౌంటర్లలోను చెల్లించుకోవచ్చునని పేర్కొన్నారు.

ఆరిలోవలో రైతుబజార్ ప్రారంభం రేపు

ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు రాక



ఆరిలోవ, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఆరిలోవ వద్ద తోటగరువులో ఏర్పాటు చేసిన రైతుబజార్‌ను ప్రారంభోత్సవానికి అడ్డంకులు తొలగాయని, అక్టోబర్ 1వ తేదీన (బుధవారం) ప్రారంభించేందుకు సన్నాహాలుపూర్తయ్యాయని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సమాచారం అందించారు. ఈ బజార్ ఏర్పాటుకు 2023న శంకుస్థాపన చేశారు. సుమారు 40 స్టాళ్ల ఏర్పాటుకు అనువుగా నిర్మాణాలు చేపట్టారు. రైతులు ఉండేందుకు రెండు గదులు కేటాయించారు. కూరగాయల భద్రపరిచేందుకు మరో రెండు గదులు ఏర్పాటు చేశారు. ఇందులో అన్ని సదుపాయలు కల్పించినట్టు ఎమ్మెల్యే చెప్పారు. ఇక్కడ రైతు బజార్ ప్రారంభం కానున్న నేపథ్యలో ఈ ప్రాంత ప్రజలు చిరకాల కోరిక నెరవేరినట్టవుతుంది.

ఆత్మవిశ్వాసంతో ఉద్యోగ విజయం

- మూడేళ్ల వయస్సులోనే కాలితో రాత నేర్చుకున్నా
- డిగ్రీ వరకు స్క్రైబ్ లేకుండా పరీక్షలు
- డీఎస్సీ ఆన్‌లైన్ పరీక్షలో స్క్రైబ్ సహాయం
- మెగా డీఎస్సీలో ఎస్జీటీగా ఎంపికై స్ఫూర్తిగా నిలిచిన దివ్యాంగుడు సింహాచలంనాయుడు



కాలితో రాస్తున్న సింహాచలం నాయుడు

విశాఖపట్నం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): వైకల్యంతో జన్మించినా, ఎక్కడా వెనుకంజ వేయకుండా ఆత్మవిశ్వాసంతో మెగా డీఎస్సీలో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన ఓ యువకుడు ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడిచే పాఠశాలల్లో పనిచేయడానికి ఉపాధ్యాయుడిగా ఎంపికైన జామి సింహాచలంనాయుడు విజయనగరం జిల్లా కొత్తవలస మండలం గనిశెట్టిపాలెం గ్రామవాసి.

పాఠశాల స్థాయి నుంచి డిగ్రీ వరకు విశాఖ జిల్లాలో చదువు పూర్తిచేయడంతో ఈ జిల్లాలో డీఎస్సీ పరీక్ష రాసి టీచర్‌గా ఎంపికయ్యారు. సోమవారం కలెక్టరేట్‌లో సింహాచలంనాయుడ్ని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జేసీ మయూర్ అశోక్‌లు అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా సింహాచలం నాయుడు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. రెండు చేతులు పూర్తి వైకల్యంతో పుట్టిన తనకు చిన్నాన్న నరసింగరావు అనేక మెలకువలు నేర్పారని, అలా మూడేళ్ల వయస్సులోనే కాళ్లతో రాయడం నేర్పించారన్నారు. ఎడమకాలి బొటనవేలు, పక్కవేలు మధ్య పెన్నుతో రాయడం ప్రారంభించానని తెలిపారు. ఒకటో తరగతి నుంచి డిగ్రీ వరకు ప్రతి పరీక్షలో కాలితోనే రాశానని, టెన్త్ పరీక్షలలో అధికారులు తనకు స్క్రైబ్ కేటాయించినా తీసుకోలేదన్నారు. కంప్యూటర్, ల్యాప్‌టాప్ వినియోగిస్తానని, అయితే డీఎస్సీలో మాత్రం కంప్యూటర్ ముందు నిర్ణీత సమయంలో ఆన్‌లైన్‌లో పరీక్షలు రాయాల్సి ఉన్నందున స్క్రైబ్ సహాయం పొందినట్లు తెలిపారు. డీఎస్సీలో 79.2 మార్కులు రావడంతో గిరిజన సంక్షేమశాఖలో ఎస్జీటీ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యానన్నారు. ఉపాధ్యాయుడిగా పిల్లలకు ఇబ్బందిలేకుండా బోధించగలనని ఆత్మవిశ్వాసం వ్యక్తంచేశారు. కుర్చీలో కూర్చొని కాలితో బోర్డుపై పాఠాలు బోధిస్తానన్నారు. కాళ్ల వేళ్ల మధ్య చెంచా (స్పూన్) ఉంచి దాని సహాయంతో భోజనం చేస్తానన్నారు. వచ్చేనెలలో కౌన్సిలింగ్ ద్వారా పాఠశాలలు కేటాయిస్తారని, అయితే ప్రధాన రహదారికి ఆనుకుని ఉండే పాఠశాల ఎంపిక చేసుకునేలా అధికారులు తనకు సహాయపడాలని సింహాచలం నాయుడు కోరారు.

365 అర్జీల స్వీకరణ



అర్జీదారుల సమస్యలు వింటున్న కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్

మహారాణిపేట, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలకు నాణ్యమైన రీతిలో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో కలిసి 365 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన వినతులలో రెవెన్యూ శాఖకు సంబంధించి 121, జీవీఎంసీ 124 పోలీసు 26, ఇతర శాఖల నుంచి 94 ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం అధికారులతో సమీక్షించిన కలెక్టర్ గతంలో అందిన అర్జీలకు తీసుకున్న చర్యలపై వివరణ అడిగి తెలుసుకున్నారు. వివిధ అంశాలపై సమీక్షించి పలు మార్గదర్శకాలు జారీ చేశారు. అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. కోర్టు కేసుల విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వెంటవెంటనే కౌంటర్లు దాఖలు చేయాలని సూచించారు. పీ4 పథకంలో భాగంగా జిల్లాలో గుర్తించిన 64 వేల కుటుంబాలకు అన్ని విధాలా అండగా నిలవాలని ఆదేశించారు. స్వర్ణాంధ్ర-2047 సాధనకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సీపీ కార్యాలయంలో 80 ఫిర్యాదులు

విశాఖపట్నం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నగర పోలీస్ కమిషనరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక(పీజీఆర్ఎస్)కు 80 ఫిర్యాదులు అందాయి. సీపీ శంఖబ్రత బాగ్చి స్వయంగా బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి సమస్యను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులతో వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడి తక్షణచర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జీవీఎంసీకి 112 వినతులు

వెంకోజీపాలెం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 112 ఫిర్యాదులు వచ్చాయి. అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి వినతులు స్వీకరించారు. ఫిర్యాదుదారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో సమస్యలు పరిష్కరించాలని విభాగాల అధికారులను ఆదేశించారు.

స్త్రీశక్తి పథకం అమలుకు సమన్వయం అవసరం

- ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు

ద్వారకాబస్‌స్టేషన్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): స్త్రీశక్తి పథకం విజయవంతంగా అమలు జరగాలని, అందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు అన్నారు. స్త్రీశక్తి పథకం విజయవంతంగా అమలు కావడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. శాసనసభ సమావేశాల్లో శనివారం సీఎం మాట్లాడుతూ స్త్రీశక్తి పథకం విజయవంతం చేసిన ఆర్టీసీ కార్మికులను అభినందించారన్నారు. ఇంతటి గౌరవం అందుకున్న ఆర్టీసీ కార్మికులు మరింత ఉత్సాహంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మద్దిలపాలెం డిపోలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విషయాలు కార్మికులకు వివరించారు. స్త్రీశక్తి పథకం అమలులో అప్పుడప్పుడు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించుకొని ముందుకు సాగాలన్నారు. పలువురు అధికారులు, సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పెట్టుబడుల సదస్సుకు..

... 5వ పేజీ తరువాయి

సర్దిచెప్పారు. అనంతరం కొందరు సభ్యులు మాట్లాడుతూ నగరంలో ఇటీవల నిర్మించిన రోడ్లు, బాగానే ఉన్న రోడ్లను కూడా కొత్తగా నిర్మించాలని ప్రతిపాదించారని, దీనివల్ల జీవీఎంసీ నిధులు దుర్వినియోగం అవుతాయే తప్ప, నగరవాసులకు ప్రయోజనం ఉండదన్నారు. ఆ నిధులను పాడైపోయిన రోడ్లను బాగుచేయడానికి కేటాయించాలని కోరారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉంటే వాటిని అజెండాలో చేర్చేవారు కాదన్నారు. మేయర్ మాట్లాడుతూ అజెండాలో పొందుపరిచే అంశాలపై సంబంధిత విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. స్టాండింగ్ కమిటీ సభ్యులను ప్రతిపాదిత పనుల వద్దకు మంగళవారం తీసుకువెళ్లి వారి అనుమానాలను నివృత్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇందుకు చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణరావు వివరణ ఇస్తూ, సీఐఐ సదస్సుకు ఖర్చు చేసే నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేస్తుందని, ఏఏ పనులు చేయాలో ప్రత్యేక నిపుణుల అధికారుల బృందం పరిశీలించి జీవీఎంసీకి ఒక నివేదిక ఇస్తుందన్నారు. దాని ప్రకారమే పనులను చేపట్టాల్సి ఉంటుంది కాబట్టి, ఆ నివేదికలో పేర్కొన్న పనులను ప్రతిపాదించామన్నారు. అజెండాలోని 92 అంశాలను చర్చించిన సభ్యులు వాటిని ఆమోదించారు. ఆమోదించిన అంశాల్లో సుమారు రూ.28 కోట్ల పనులు సీఐఐ సదస్సుకు సంబంధించినవి కాగా రూ.5.3 కోట్ల పనులు నగర అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణకు సంబంధించినవి ఉన్నాయి. కార్యదర్శి బీవీ రమణ, స్టాండింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గడువులోగా ప్రారంభిస్తే..

... 5వ పేజీ తరువాయి

లభిస్తాయన్నారు. పారిశ్రామికవేత్తలను వేధించకుండా అంతా కలిసి ఒకేసారి తనిఖీ చేసేలా కేంద్రీయ విధానం అమలు చేస్తున్నారన్నారు. రెన్యువల్స్‌కు ఆటోమేటిక్ విధానం పాటిస్తున్నారన్నారు. కేంద్రం ఈ ఏడాది కూడా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై ర్యాంకింగ్ ఇస్తుందని, సుమారు ఆరు వేల మంది అభిప్రాయాలు సేకరిస్తుందని, అనుకూలంగా వారికి సమాధానాలు చెబితే మళ్లీ ఏపీకి మొదటి ర్యాంకు వస్తుందన్నారు. పారిశ్రామికవేత్తలు సూచించిన మార్పులు చేయడానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. సమావేశానికి జిల్లా పరిశ్రమల శాఖ అధికారి జి.ఆదిశేషు అధ్యక్షత వహించగా, అడిషనల్ డైరెక్టర్ రామలింగరాజు, శ్రావణ్ షిప్పింగ్ ఎండీ సాంబశివరావు, వాశిశ్వ అధ్యక్షుడు పాండురంగ ప్రసాద్ పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలు చేసిన సూచనలు

● సింగిల్ విండో ద్వారా డీమ్డ్ టు బి అప్రూవల్ పొందిన ప్రాజెక్టులకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు. ఒరిజినల్ ఫైల్ కావాలని అడుగుతున్నాయి. దీనిపై బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటుచేసి మార్గదర్శకాలు ఇవ్వాలి. ● పరిశ్రమలకు ఈపీడీసీఎల్ స్మార్ట్ మీటర్లను అమర్చింది. అయితే వాటికి సరైన కెపాసిటర్లు అమర్చుకునే విషయంలో సహకారం లేదు. ఖర్చులు పెరిగాయి. వారితో అవగాహన సదస్సు నిర్వహించాలి. ● పరిశ్రమలకు ఆస్తి పన్ను విధానం మార్చాలి. గతంలో అద్దె ఆధారంగా, ఇప్పుడు కేపిటల్ విలువ ఆధారంగా పన్నులు వేస్తున్నారు. ఇవి భారంగా ఉన్నాయి. తక్కువ పన్ను ఉండేలా కొత్త విధానం తీసుకురావాలి..

సి'మంట!'

... 5వ పేజీ తరువాయి

తయారు చేసి ముందుగా సమర్పించాలి. దీనిని పర్యావరణ ప్రభావ అంచనా (ఈఐఏ) నివేదికగా వ్యవహరిస్తారు. అదానీ యాజమాన్యం ఆ నివేదికలో అన్నీ అవాస్తవాలు పేర్కొంది. ● నివాస ప్రాంతాలకు 500 మీటర్ల ఆవల సిమెంట్ పరిశ్రమలు ఏర్పాటు చేయాలనేది నిబంధన. ఇక్కడ అదానీ పరిశ్రమ ఏర్పాటుచేసే భూములకు కేవలం 130 మీటర్ల పరిధిలో పెదగంట్యాడ, 290 మీటర్ల పరిధిలో గాజువాక ప్రజలు నివసిస్తున్నారు. ఈ విషయాన్ని తొక్కిపెట్టారు. ● అదానీ సిమెంట్స్‌కు భారీగా నీరు అవసరం. రోజుకు 4 వేల కిలోలీటర్లు కావాలని వారే పేర్కొన్నారు. అక్కడికి 4 కి.మీ. దూరానున్న డీశాలినేషన్ ప్లాంటు నుంచి రోజుకు 200 కిలోలీటర్లు, అదే ప్లాంటు నుంచి ఆపరేషన్ సమయంలో రోజుకు 400 కిలోలీటర్లు తీసుకుంటామని పేర్కొన్నారు. మిగిలిన 3,600 కిలోలీటర్ల నీటిని ఎక్కడి నుంచి తీసుకుంటుందనే అనుమానం వస్తుంది. ఏలేరు కాలువే ప్రధాన నీటి వనరు కాబట్టి అందులో నుంచే తీసుకోవాలి. విశాఖలో పరిశ్రమలకు అవసరమైన నీటిని అందివ్వలేకపోతున్నారు.

అక్కడ డీశాలినేసన్ ప్లాంటే లేదు

అసలు విషయం ఇంకొకటి ఉంది. గాజువాకలో డీశాలినేషన్ ప్లాంటే లేదు. లేని ప్లాంటు 4 కి.మీ. దూరాన ఉందని, అందులో శుద్ధిచేసిన నీటిని తీసుకుంటామని అవాస్తవాలు నివేదించింది. ఇది పూర్తిగా ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించడం కిందకే వస్తుంది. ఇప్పుడే అన్ని అబద్ధాలు చెబితే ఆ తరువాత ఇంకెన్ని చెబుతారో ఊహించుకోవలసిందే.

ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలి

అదానీ యాజమాన్యం సిమెంట్ పరిశ్రమకు సంబంధించి అవాస్తవాలతో పర్యావరణ ప్రభావం అంచనా నివేదిక రూపొందించినందున, ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలి. ఏపీపీసీబీ అధికారులు ప్రజల ప్రాణాలను విలువైనవి గుర్తించి, నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలి. జిల్లా అధికార యంత్రాంగమూ తగు రీతిలో స్పందించాలి. విశాఖను మరింత కాలుష్యమయం చేయడం తగదు. - ఈఏఎస్ శర్మ, పూర్వ ఐఏఎస్ అధికారి

క్రైం... crime news

మెరుగు పేరిట మహిళకు టోకరా

- నిందితులను పట్టుకుని 24 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్న క్రైమ్ పోలీసులు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ కె.శ్రీనివాసరావు

గాజువాక, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): బంగారు ఆభరణాలకు మెరుగుపట్టిస్తామని చెప్పి ఓ మహిళకు టోకరా వేసిన ఇద్దరు వ్యక్తులను గాజువాక క్రైమ్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. సౌత్ సబ్ డివిజన్ క్రైం సీఐ కె.శ్రీనివాసరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఈ ఏడాది జూలై 15న రాజీవ్‌నగర్ సమీప ప్రశాంతినగర్ ప్రాంతానికి చెందిన ఓ ఇంటికి ఇద్దరు అపరిచిత వ్యక్తులు వచ్చి బంగారు ఆభరణాలకు మెరుగుపడతామని చెప్పి... తమ వద్దనున్న కొన్ని నగలకు మెరుగు పెట్టి చూపించారు. దీంతో ఆ మహిళ తన వద్దనున్న 24 తులాల బంగారు ఆభరణాలను వారికి ఇచ్చింది. వాటిని వారు ఓ మట్టికుండలో ఉంచి ఏదో కెమికల్ ద్రావణం కలిపినట్టు నమ్మించి, ఆ కుండకు తెల్లని వస్త్రం చుట్టి ఇచ్చారు. పది రోజుల వరకు ఆ కుండను ఇంటి ఈశాన్య దిశలో ఎండ తగలని ప్రదేశంలో పెట్టి 11వ రోజున తెరవాలని సూచించి వెళ్లిపోయారు. 11వ రోజున ఆమె మట్టికుండను తెరవగా అందులో బంగారు ఆభరణాలు కనిపించలేదు. కేవలం కళ్లు ఉప్పు ఉండడంతో తాను మోసపోయానంటూ గతనెల 20న దువ్వాడ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీపీ శంఖబ్రత బాగ్చి, డీసీపీ (క్రైమ్) లతామాధురి, ఏసీపీ ఎ.నరసింహమూర్తి పర్యవేక్షణలో సీఐ శ్రీనివాసరావు దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా అన్నమయ్య జిల్లా పాతరాయచోటి ప్రాంతానికి చెందిన ఎం.రమణ (51), అనకాపల్లి జిల్లా మారేడుపూడికి చెందిన చప్పిడి నూకరాజు (31)లు ఈ నేరానికి పాల్పడినట్టు గుర్తించారు. వీరిని సోమవారం గాజువాక బస్టాప్ వద్ద పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 24 తులాల బంగారు ఆభరణాలు, రూ.5,300ను స్వాధీనం చేసుకున్నట్టు సీఐ శ్రీనివాసరావు పేర్కొన్నారు.

నాలుగు ద్విచక్ర వాహనాలు దగ్ధం



తగులబడిన ద్విచక్ర వాహనాలు

ఎంవీపీ కాలనీ, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఎంవీపీ కాలనీ స్టేషన్ పరిధిలోని జాలారిపేటలో నాలుగు ద్విచక్రవాహనాలు దగ్ధమయ్యాయి. ఆకతాయిలు ఈ పని చేసి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. గ్రామంలోని వినాయక, ముత్యాలమ్మ దేవాలయాల సమీపంలో సోమవారం తెల్లవారుజామున కొందరు గుర్తు తెలియని వ్యక్తులు బైకులకు నిప్పంటిచారు. మూడు వాహనాలు పూర్తిగా, మరో వాహనం పాక్షికంగా కాలిపోయాయి. వాహనదారుడు మోది దాసు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ ఖాదర్ బాషా దర్యాప్తు చేస్తున్నారు.

కార్డన్ సెర్చ్‌లో 46 మద్యం సీసాలు స్వాధీనం

మల్కాపురం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మల్కాపురం పోలీసులు సోమవారం ఏకేసీ కాలనీ సహా పలు కాలనీల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. వేకువజామునే పోలీసులు గుంపుగా వెళ్లడంతో కాలనీవాసులు ఉలిక్కిపడి గుసగుసలాడుకున్నారు. ఇంతలోనే పోలీసులు రెండు ఇళ్లలోకి వెళ్లి అనధికారికంగా మద్యం అమ్ముతున్నట్లు గుర్తించారు. ఆ తరువాత వారి వద్ద నుంచి 46 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసులు నమోదు చేశారు. పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు మల్కాపురం సీఐ గొలగాని అప్పారావు తన సిబ్బందితో కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ అనధికారికంగా మద్యం విక్రయిస్తున్నవారిని పట్టుకున్నట్లు తెలిపారు.

సహోద్యోగిపై హత్యాయత్నం

గోపాలపట్నం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): రైల్వే ఉద్యోగిపై సహోద్యోగి కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన ఘటన గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయనగరానికి చెందిన గౌరినాయుడు(50), దొండపర్తి వాసి ఏనుగుల నాగరాజు(45)లు రైల్వే ఉద్యోగులు. ఆదివారం రాత్రి విధులకు హాజరుకావడానికి నార్త్ సింహాచలం రైల్వే స్టేషన్‌కు సమీపంలోని రన్నింగ్ రూమ్‌కు గౌరినాయుడు వెళ్తున్న సమయంలో మార్గమధ్యలో గౌరినాయుడును నాగరాజు అటకాయించాడు. గౌరినాయుడు వద్ద బంగారు గొలుసు, సెల్‌ఫోన్ ఇవ్వాలని నాగరాజు డిమాండ్ చేశాడు. ఈ క్రమంలో గౌరినాయుడిపై నాగరాజు కత్తితో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతడు కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. గౌరినాయుడు ఫిర్యాదు మేరకు సీఐ లెంక సన్యాసినాయుడు కేసు దర్యాప్తు చేస్తున్నారు. వివాహేతర సంబంధమే వివాదానికి దారితీసి, దాడి జరిగినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. స్థానిక గణపతినగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఆదివారం అర్ధరాత్రి దాటాక ఈ ఘటన జరిగినట్లు కొందరు స్థానికులు చర్చించుకుంటున్నారు.

అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. భీమునిపట్నం ప్రాజెక్టు పరిధిలో ఐదు, విశాఖపట్నం పరిధిలో రెండు పోస్టులను భర్తీచేస్తున్నట్టు తెలిపారు. వచ్చేనెల 10లోగా దరఖాస్తులను పోస్టుద్వారా లేదా కార్యాలయానికి నేరుగా వచ్చి అందించాలన్నారు. స్థానిక స్థిర నివాసం కలిగిన వివాహిత పదో తరగతి ఉత్తీర్ణురాలై ఉండాలి. ఈ ఏడాది జూలై నాటికి 21 నుంచి 35 ఏళ్లలోపు వయసు ఉండాలన్నారు.

మెడికల్ కళాశాలకు వితరణ



ఏయూ మెడికల్ కళాశాలకు ఆక్సిజెన్ సిలిండర్, వీల్ చైర్ అందజేస్తున్న కేఎస్‌బీ కిషోర్

విశాఖపట్నం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన కేఎస్‌బీ కిషోర్ ఆంధ్రాయూనివర్సిటీ సౌత్ క్యాంపస్ వైద్యకళాశాలకు ఒక ఆక్సిజెన్ సిలిండర్, వీల్ చైర్ అందజేశారు. తన తండ్రి జయంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం వీటిని సోమవారం ఏయూ ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్, రిజిస్ట్రార్ కె.రాంబాబు సమక్షంలో అందజేశారు.

వర్కింగ్ ప్రొఫెనల్స్ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల

కంచరపాలెం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): గుర్తింపు పొందిన పరిశ్రమల్లో పనిచేస్తున్న వర్కింగ్ ప్రొఫెనల్స్‌కు డిప్లొమా కోర్సులో చేరేందుకు సాంకేతిక విద్య శాఖ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసినట్టు ప్రభుత్వ కెమికల్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణ పేర్కొన్నారు. అభ్యర్థులు ఇంటర్‌లో గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులతో పాసై ఉండాలి. ఒకేషనల్ కోర్సులతో పాటు ఇంటర్, ఐటీఐ కోర్సులు పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చును. అభ్యర్థులు కనీసం ఒక సంవత్సరం గుర్తింపు పొందిన పరిశ్రమల్లో పనిచేసి ఉండాలి. తమ దరఖాస్తులతో పాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆన్‌లైన్ ద్వారా చేసుకోవాల్సి ఉంటుంది. సీట్లు పొందిన అభ్యర్థులకు సాయంకాలం సమయంతో పాటు ఆదివారం తదితర సెలవు దినాల్లో శిక్షణ అందిస్తారు. రిజిస్ట్రేషన్ ఫీజు ఎస్సీ/ఎస్టీలు రూ.900, ఓసీ/బీసీలు రూ.1,300 చెల్లించవలసి ఉంటుంది. అడ్మిషన్ సమయంలో రూ.18,800 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పించేందుకు అక్టోబరు 10 వరకు గడువు ఉందని డా.కె.వి.రమణ తెలియజేశారు.